ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 Telephone : 1343

చందాధరలు

	ఏజంటు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 3 :: సంచిక 85 | విజయవాడ, సెప్టెంబర్ 25, 1962 మంగళవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

ప్రొసెస్ బ్లాకులు
ఆఫ్ టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
వివరాలకు వ్రాయండి విజయవాడకు వ్రాయండి:
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

గత దశాబ్దిలో రాష్ట్రం జనాభా 49 లక్షలు పెరుగుదల

1961 లెక్కల ప్రకారం మొత్తం జనసంఖ్య 360 లక్షలని సెన్సస్ కమిషనర్ ప్రకటన

నూటికి 21.2 వంతులమంది మాత్రం ప్రస్తుతం అక్షరాస్యులనికూడా వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 24—

కడచిన దశాబ్దంలో (1951-61) ఆంధ్రప్రదేశ్ జనాభా 49 లక్షలు పెరిగింది.

అంటే నూటికి 15.65 వంతులు పెరిగిందన్నమాట.

జనాభా లెక్కల కమిషనర్ శ్రీ ఎ. చంద్రశేఖర్ ఇందుకు సంబంధించిన వివరాలను నేడు పత్రికాప్రతినిధులకు వెల్లడిస్తూ 1961 మార్చి ఒకటవతేదీ నాటికి రాష్ట్ర జనాభా మూడుకోట్ల 59లక్షల 83వేల 447 వున్నదన్నారు.

మన రాష్ట్ర విస్తీర్ణం ఒక లక్ష ఆరువేల రెండువందల 86 చదరపుమైళ్లు అని ఆయన చెబుతూ సగటున ఒక్కొక చదరపుమైలుకు 330 మంది వున్నారన్నారు.

జనాభా ప్రకారం ఇండియాలో మన రాష్ట్రం నాలుగవదని, విస్తీర్ణం ప్రకారం అయిదవదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెరిగినా ఇది అఖిలభారత సగటు జనాభా పెరుగుదల కంటే తక్కువేనని. అఖిలభారత సగటు జనాభా పెరుగుదల నూటికి 21½ వంతులని చెప్పారు.

1901 వ సంవత్సరం మొదలు ఈ 60 సంవత్సరాలలోను మన రాష్ట్ర జనాభా నూటికి 88.7 వంతులు పెరిగినదన్నారు.

1901 వ సంవత్సరం నుంచి ప్రతి దశాబ్దంలోను రాష్ట్ర జనాభా పెరుగుతూనేవున్నదని 1911-21 కాలంలో మాత్రం ఇన్ఫ్లుయన్జా వ్యాధివల్ల తగ్గినదని ఆయన వివరించారు.

రాష్ట్రమంతలోను గుంటూరు జిల్లాలో జనాభా ఎక్కువ. ఇక్కడ 31 లక్షల కొమ్మిదివేల 900 మంది వున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో అన్నిటికంటె తక్కువ జనాభా వున్నది. ఇక్కడ 10 లక్షల 9 వేల 292 మంది వున్నారు.

ప్రతి వెయ్యి మంది పురుషులకు 981 మంది చొప్పున స్త్రీలు వున్నారు.

రాష్ట్రంలో అక్షరాస్యుల సంఖ్య నూటికి 21 2 వంతులు. ఈ విషయంలో దేశం మొత్తంమీద మన రాష్ట్రం పదిహేనవది.

హైదరాబాద్ జిల్లాలో అక్షరాస్యుల సంఖ్య ఎక్కువ ఇక్కడ నూటికి 35 మంది అక్షరాస్యులు వున్నారు.

తర్వాత స్థానం కృష్ణాజిల్లాకు లభించింది. ఇక్కడ నూటికి 31.2 వంతులు అక్షరాస్యులు.

మూడవ స్థానం వచ్చిన గోదావరిజిల్లాది ఈ జిల్లాలో అక్షరాస్యుల సంఖ్య నూటికి 30.8 వంతులు, గుంటూరుజిల్లాలో 27.7 వంతుల అక్షరాస్యులు వున్నారు.

అన్ని జిల్లాలలోను తక్కువ అక్షరాస్యులు గలది ఆదిలాబాద్ జిల్లా: ఇక్కడ నూటికి 11.7 వంతులే వున్నారు.

దేశం మొత్తంపై సగటున అక్షరాస్యుల సంఖ్య నూటికి 24 వంతులు.

రాష్ట్ర జనాభాలో నూటికి 1704 వంతుల మంది మాత్రమే పట్టణాలలో నివసిస్తున్నారని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

నగరాలు, చిన్న చిన్న పట్టణాలు కలిపి 2212 వున్నవని వీటిలో 11 పట్టణాలలో ఒక లక్షకు మించిన జనాభా వున్నదని అన్నారు.

రాష్ట్రంలో సుమారు 27 వేల గ్రామాలు వున్నవని, వాటిలో సుమారు 2.97 కోట్లమంది నివసిస్తున్నారని చెప్పారు.

హైదరాబాద్, సికింద్రాబాద్‌ల జనాభా 12.51 లక్షలని, జనాభా విషయంలో ఇండియాలో ఇది అయిదవ నగరమని ఈ లెక్కలవల్ల తేలుతున్నది.

రాష్ట్రంలోని పెద్ద పట్టణాలలో విజయవాడ జనాభా 2 3 లక్షలు. విశాఖపట్నం 1 82 లక్షలు. వరంగల్లు జనాభా 1.56 లక్షలు.

హైదరాబాద్‌లో మొత్తం 3718 మంది, గృహస్థితి జీవనం వున్నారని సెన్సెస్ అధికారి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2381 మంది శత వృద్ధులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24 — ఆంధ్రప్రదేశ్‌లో 2381 మంది శత వృద్ధులు వున్నారు.

వీరిలో రెండ్మిది వందల మంది పురుషులు. మిగతా వారు స్త్రీలు

రాష్ట్రమంతలోను ఎక్కువ వయస్సుగల 140 సంవత్సరాల శతవృద్ధు ఆదిలాబాద్ జిల్లాలో వున్నారు

జనాభా లెక్కల కమిషనర్ ఈ విషయాన్ని నేడు పత్రికల వారికి తెలిపారు.

తూర్పుపాకిస్తాన్‌లో విద్యార్థులపై కాల్పులు

రాజకీయ ఖైదీల విడుదలకై విద్యార్థుల ఆందోళన

చిటగాంగ్, సెప్టెంబర్ 24— ఇక్కడకు 45 మైళ్ళ దూరంలోని మిర్సరాయిలో విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు తుపాకులు కాల్చారని నేడిక్కడ తెలుస్తున్నది.

రెండు విద్యార్థివర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణ పర్యవసానంగా పోలీసులు కాల్పులు జరిపారని యిరువురు గాయపడ్డారని అంటున్నారు.

గత వారంలో జరిగిన పోలీసు కాల్పులకు నిరసనసూచకంగా, ఢాకా విద్యార్థులు సమ్మెకు పిలుపునిచ్చారు.

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని. విద్యాసంఘం నిషేధికను రద్దుచేయాలని. విద్యార్థులు కోరుతున్నారు.

మైమన్‌సింగ్. నారాయణగంజ్. కిషోర్‌గంజ్. బొగ్రా పట్టణాలలో కూడ విద్యార్థులు నిరసనదినోత్సవం జరిపి. సమ్మెలు పూర్తిగింపులు చేశారని తెలుస్తున్నది.

లోకంతీరు

"ఇందాకటినుంచి ఫోనులో మాట్లాడుతున్నావు నువ్వుకూడా ఫోను ద్వారా పెళ్ళి చేసుకోబోవడం లేదుగదా."



సెప్టెంబర్ 20 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గార్డ్స్ బ్రిగేడ్ ప్రథమ బెటాలియన్‌కు దాని పతాకాన్ని బహూకరిస్తున్న చిత్రం

చైనా సైనికులపై కాల్పులు

ఇండియా దళాలే ముందుగా జరిపినట్టు చైనా వార్తా సంస్థ ఆరోపణ

పారిస్, సెప్టెంబర్ 24—ఇండియా సరిహద్దు రక్షణ దళాలు ఈ నెల 21, 22 తేదీలలో చైనా సైనికులపై ముందుగా అయిదు సార్లు కాల్పులు జరిపినవని నవ చైనా వార్తా సంస్థ నిన్న ఇక్కడ పేర్కొన్నది.

ఈ కాల్పులు చెంఆంవో వంతెనకు పశ్చిమంగా జరిగినవని దానిలో చైనీయుడు ఒకడు గాయపడినాడని, ఆత్మ రక్షణార్థం చైనా సైనికులు ఎదురు కాల్పులు జరపవలసి వచ్చినదని ఆ వార్తా సంస్థ వివరించింది.

"చైనాకు తుది హెచ్చరిక చేయాలి"

శ్రీ వాజ్‌పాయ్ సూచన

రాజకోట, సెప్టెంబర్24—పార్లమెంటులో జనసంఘం నాయకుడు శ్రీ ఏ.బి. వాజ్‌పాయ్ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ నిర్దిష్టకాలంలో ఈశాన్య సరిహద్దు ప్రాంతాన్ని ఖాళీచేయకపోతే బలవంతంగా ఖాళీ చేయించగలమని చైనాను ఇండియా హెచ్చరించవలసిన సమయం ఆసన్నమైనదన్నారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో చైనా దురాక్రమణను గురించి ఆయన ప్రస్తావిస్తూ ప్రభుత్వం ప్రజలను. తుదకు పార్లమెంటు సభ్యులను కూడా విశ్వసించనంత వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసినా ప్రయోజనముండబోదన్నారు.

లాంగ్జూను ఇండియా తక్షణం తిరిగి వశపరచుకొనాలని ఆయన సూచించారు.

ఈశాన్య సరిహద్దు విషయంలో రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రకటనను గురించి శ్రీ వాజ్‌పాయ్ ప్రస్తావిస్తూ ఆ ప్రకటనలను బట్టి పరిస్థితి తీవ్రతను రక్షణ మంత్రి గుర్తించకపోవడమో, లేదా ఉద్దేశపూర్వకంగా చైనావారి తర్కములనుతగ్గించి చెప్పడియో జరుగుతున్నదన్నారు.

ఇప్పటి పరిస్థితులలో రక్షణ మంత్రిని మార్చాలని తాను కోరబోవడం లేదని. అయితే పూర్తి కాలాన్ని రక్షణ కలాపాలకు వినియోగించగల రక్షణమంత్రి నేడు అవసరమని అన్నారు.

76 గురు ప్రయాణీకులతో అమెరికన్ విమానం కూలిపోయినట్టు వార్త

షానాన్ (ఐరిష్ రిపబ్లిక్), సెప్టెంబరు 24— 76 మంది ప్రయాణీకులున్న అమెరికా విమాన మొకటి నిన్నరాత్రి ఇక్కడకు అయిదువందల మైళ్ళదూరంలో సముద్రంలో కూలిపోయింది.

ఈ ప్రమాదం జరిగిన చోటుకు నేడు దయా రక్షణకై రెండు రాష్ట్రాలను పంపారు ఈ విమానం అమెరికాలోని స్ట్రీయింగ్ టైగర్స్ ఎయిర్ లైన్సు సంస్థకుచెంది నట్టిది. ఇది న్యూ ఫౌండ్‌లాండ్ లోని గాంబెర్ నుంచి ఫ్రాంక్‌ఫర్ట్‌కు (జర్మనీ) ప్రయాణమై వెడుతున్నది.

విమానంలో అమెరికా సైనికులు, వారి కుటుంబాలకు చెందినవారు మొత్తం 67 మంది ప్రయాణం చేస్తున్నారని షానాన్ విమానాశ్రయం అధికారులు చెప్పగా, వాషింగ్టన్‌లో రక్షణ శాఖవారు. మొత్తం 78 మంది కలరని ప్రకటించారు.

విమానం ప్రయాణం చేస్తూవుండగా. మొదట ఒక ఇంజను, తర్వాత రెండుఇంజన్లు చెడిపోయినట్టు పైలెట్ రేడియోద్వారా తెలియజేశాడు. కూలిపోయిన ప్రాంతంలో తీవ్రమైన గాలి దుంది వాతావరణం సరిగా లేదని తెలుస్తున్నది. సహాయ కార్యక్రమాలు నిమిత్తం ప్రెస్టవిక్ (స్కాట్‌లాండ్)నుంచి అమెరికా విమానం. మరొక రాయల్ ఎయిర్ ఫోర్సు విమానం వెళ్ళాయి. ఈ ప్రమాదం గడచిన అర్ధరాత్రి సంభవించింది.

ఈ విమానం ప్రయాణీకులలో చాలమంది బ్రతికివున్నారని లండన్‌లో నేడొక ప్రకటన వెలువడింది.

ప్రెస్టవికలోని అమెరికా విమానదళం ప్రతినిధి ఒకరు పై సమాచారాన్ని ధృవపరచారు. స్విట్జర్‌లాండ్‌కు చెందిన మోటారు నౌక 'సిలేరిన' అధికారులు విమాన ప్రయాణీకులలో చాలమంది కల "రాఫ్ట్" ప్రక్కనే వున్నట్టు రేడియోద్వారా తెలియచేశారు.

అయిదుగురు స్త్రీలతో సహా కనీసం ఏభయిమంది ప్రయాణీకులను రక్షించారని తెలియవచ్చింది వీరిని స్విట్జర్‌లాండ్ నౌక సిలేరినా, మరొక నౌక అడ్రియాటిక్ లు రక్షించాయి. ప్రయాణీకులలో ఇద్దరు మరణించి వుండవచ్చునని ఫ్లైఆర్ ఎయిర్ లైన్స్ సంస్థ ప్రతినిధి ఒక రన్నారు.

78 అడుగుల లోతు గొట్టంలోపడిన బాలుడు

మొస్సెల్‌బే (దక్షిణాఫ్రికా రాష్ట్రం). సెప్టెంబరు 24—పూలు కోయడానికి యత్నించిన నాలుగేళ్ళ బాలుడు నిన్న 78 అడుగుల లోతుగల ఒక గొట్టంలో పడిపోగా అతి కష్టమీద వాడిని నేడు బయటకు తీశారు.

ఆ బాలుడు ఒక స్థానిక వార్తా పత్రిక సంపాదకుని కుమారుడు. పేరు విల్లీ బెక్‌మన్. అతనిని చికిత్స కోసం నేడు ఆస్పత్రిలో చేర్చారు.

మొదట్లో ఆ బాలుడు ఆ గొట్టంలో 12 అడుగుల లోతుకే పడిపోయి వెంటనే ఏదో ఆధారం కొరకగా చేతితో పట్టుకున్నాడు.

అయితే అతను పైకి రావడానికై అతని తండ్రి గుడ్డతో తయారైన తాడును అందించాడు. ఆ తాడు తెగిపోవడంతో ఆ కుర్రవాడు 78 అడుగుల లోతుకు పడిపోయాడు.

అదృష్టంలేనేపు అతడు దానిలో వున్న తర్వాత తీగ సహాయంతో బయటకు తీశారు.

శ్రీ కృష్ణమీనన్

ఈ వారాంతంలోగా న్యూఢిల్లీ రాగలరట

న్యూయార్క్, సెప్టెంబర్ 24— రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ వారాంతంలోగానే ఇక్కడనుంచి ఢిల్లికి బయల్దేరి వెళ్ళగలరని భావిస్తున్నారు.

ఆయన కొంత కాలం పోయిన తర్వాత తిరిగి సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనడానికి ఇక్కడకు రావచ్చునని అనుకొంటున్నారు.

అర్జెంటీనాలో తిరిగి ప్రశాంత పరిస్థితి

బ్యూనోస్ ఎయిరెస్, సెప్టెంబరు 23— అర్జెంటీనాలో వారం రోజులపాటు సైనిక సంక్షోభం కొనసాగిన తర్వాత నేడు తిరిగి ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. నగరంలో ప్రజా జీవనం తిరిగి యథాప్రకారం జరుగుతున్నది రవాణా సర్వీసులు క్రమంగా తిరిగి పని చేయడం ప్రారంభించాయి.

"స్వతంత్ర విధానాలను అలీనరాజ్యాలే పూర్తిగా అనుసరించ గలవు"

—లాగోస్ సభలో నెహ్రూ ఉద్ఘాటన

లాగోస్, సెప్టెంబర్ 24—

అలీనత్వ మంటే నిష్క్రియకాదని, ఏ శక్తికూటాల ప్రభావానికి లోనుకాకుండా స్వతంత్రంగా వ్యవహరించి, తనకు నచ్చిన విధానాన్ని అనుసరించడమే దాని ఆశయమని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ వివరించారు.

నైజీరియన్ టెలివిజన్ ఇంటర్వ్యూలో శ్రీ నెహ్రూ మాట్లాడుతూ శక్తికూటాలలో చేరడమంటే మన విదేశాంగ విధానాన్ని నిర్ణయించే హక్కును మరొకరికి అప్పగించేనని అన్నారు.

మూడవ కూటాన్ని ఏర్పాటు చేసినందుకు అలీన రాజ్యాలు విమర్శంచ బడుతున్నవని ఇంటర్వ్యూ జరిపిన నైజీరియా సమాచార శాఖ డైరెక్టరు డాక్టరు పి. ఓ. డి. ఎక్వెన్సీ చెప్పగా, ఈవిమర్శ సమంజసమైనది కాదని నైతిక ప్రయోజనాల కోసం కొంతమంది ఒక కూటంగా ఏర్పడతారని అయితే అలీన రాజ్యాలు ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చే కూటమని. ఇది ప్రమాదకరమైనదికాదని ప్రధాని నెహ్రూ అన్నారు.

ప్రధాని నెహ్రూకు నైజీరియన్ ప్రజల ఘన స్వాగతం

అంతకు ముందు ప్రధాని నెహ్రూ పారిస్ నుంచి ఇక్కడకు రాగానే రాయల్ నైజీరియన్ నౌకదళం గౌరవ వందనాన్ని సమర్పించింది. ప్రత్యేకంగా నిర్మింపబడిన వేదిక పైనుంచి శ్రీ నెహ్రూ ఈ వందనాన్ని స్వీకరించారు.

ఆ తర్వాత ఆయన నైజీరియన్ ప్రధాని లోడు రాగా ప్రభుత్వాతిథ్యగృహమైన లాగోస్ భవనానికి వెళ్ళారు.

విమానాశ్రయంనుంచి లాగోస్ భవనం వరకుగల 20 మైళ్ళ రోడ్డుపొడువునా వేలాది నైజీరియన్ ప్రజలు ఇండియా, నైజీరియా జాతీయ పతాకాలతో, పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేస్తూ భారత ప్రధానికి స్వాగతం పలుకుతూ వచ్చారు.

శ్రీ నెహ్రూ తన చేయిని ఊపుతూ వారి స్వాగతాన్ని స్వీకరించారు.

ప్రధాని నెహ్రూకు స్వాగత సందేశాలను పంపిన వారిలో నైజీరియా పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ అబాఫెమీ అపోలో కూడా వున్నారు.

నైజీరియన్ యువజన కాంగ్రెస్ ప్రధాని నెహ్రూకు ఒక స్వాగతపత్రాన్ని సమర్పిస్తూ "భారత నాయకుడు శాంతిదూత యని" ప్రాక్‌పశ్చిమాల మధ్య వారధివంటి వారని" వర్ణించింది.

ఇండియా అలీన విధానాన్ని కొనియాడుతూ, నైజీరియా నాయకులు ప్రధాని నెహ్రూ నుంచి ఎంతో నేర్చుకొనవలసి వుందని. ఈ స్వాతంత్ర్యంలో పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూకు నైజీరియన్ పత్రికల జోహార్లు

నైజీరియా పత్రికలన్నీ ప్రధాని నెహ్రూకు స్వాగతం పలుకాయి.

ప్రభుత్వ పత్రిక "సండే పోస్ట్" నైజీరియాను సందర్శించిన ప్రథమ ఆసియా రాజ్యాధినేత శ్రీ నెహ్రూయేనని పేర్కొన్నది

ప్రధాని నెహ్రూ ప్రముఖ శాంతి ప్రచారకులలో ఒకరని, నైజీరియన్ నాయకులు ఆయన భావాలను అవగతం చేసుకొనాలని ఇండిపెండెంట్ సండే ఎక్స్‌ప్రెస్ పత్రిక వ్రాసింది.

ప్రధాని నెహ్రూకు అత్యంత ప్రేమాభిమానాలతో స్వాగత మివ్వాలని సండే టైమ్స్ విజ్ఞప్తి చేసింది.

"ప్రధాని నెహ్రూకు స్వాగతం"అని హిందీ, ఇంగ్లీషు భాషలలో శీర్షికగల ఈ పత్రిక సంపాదకీయంలో అలీన విధానాన్ని అవలంబించడంవల్లనే ఇండియా పతిష్ఠత పెరిగినదని పేర్కొన్నారు.

గవర్నర్ జనరల్ విందు

ప్రధాని నెహ్రూ గౌరవార్థం నైజీరియా గవర్నర్ జనరల్ నిన్న తమ నివాసంలో విందు చేశారు.

నైజీరియా మంత్రులు. కొండ జాతుల నాయకులు. వివిధ దేశాల దౌత్య ప్రతినిధులు లాగోస్‌లోని భారతీయులు ఈ విందుకు హాజరైనారు

అయితే ఘనా దౌత్య ప్రతినిధి శ్రీ జి కె. దోవ్ మాత్రం ఈ విందుకు హాజరు కాలేదు. ఘనా, నైజీరియా సంబంధబాంధవ్యాలలో ఇటీవల జరిగిన తాజాపరిణామం పలితమే ఇదని పరిశీలకులు భావిస్తున్నారు.

హైదరాబాద్ రవీంద్ర భవనంలో సెప్టెంబర్ 21 వ తేదీన మహాకవి గురుజాడ శత జయంత్యుత్సవాలకు డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

సమితులు, పరిషత్తులలో పనిచేసే ఉపాధ్యాయులు

1961 నవంబరు ఒకటవ తేదీనుంచి కొత్త వేతనాలు వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తరువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 24—

జిల్లా పరిషత్తులు, సమితులు, పంచాయతీలలో పనిచేసే ఉపాధ్యాయులకు 1961 వ సంవత్సరం నవంబరు ఒకటవతేదీనుంచి కొత్త వేతనాలను వర్తింపజేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది

మీరు చూశారా?

ప్రసాద్ అద్భుత చిత్రం..
కులగోత్రాలు
కథ-దర్శకత్వం: K. విశ్వనాథ్ * సంగీతం: నదియాగోవిందరాజులు

1962 సెప్టెంబర్ 25 మంగళవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
భాద్రపద బహుళ ద్వాదశి
ద్వాదశి : సా॥ 5-53
ఆశ్లేష : వ॥ 12-39
వర్జ్యం: రా॥ 2-02 నుంచి 3-49 వరకు

* * *

1962 సెప్టెంబర్ 26 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
భాద్రపద బహుళ త్రయోదశి
త్రయోదశి : రా॥ 8-11
మఘ : వ॥ 8-25
వర్జ్యం రా॥ 12-25 నుంచి 2-13 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

హిందీ, ఇంగ్లీషులు

ఎంత అల్లరి! ఏమి ఆర్భాటం! అది తమ చేతిలో పని కాదు గావి, లేకపోతే, ఈ క్షణంలోనే హిందీ భాషాభిమానులు ఇంగ్లీషుకు మనదేశం నుంచి పూర్తిగా స్వస్తి చెబుతారు!

ఇంగ్లీషు మంచిచెడ్డలమాట విడిచిపెట్టండి; హిందీ మంచి చెడ్డ లేమిటి? అది మన దేశ భాషలలో ప్రాచీనమైనదా? కాదు. నిజానికి, తన ప్రస్తుత రూపంలో అది నూరేళ్ళప్రాయమైనా లేనట్టిది. పోనీ, అది సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందిందా? లేదు. దానిలో వెలువడుతున్న సాహిత్యం సర్వోత్తమమైనదా? కాదు అయినా, దాన్ని దేశం మొత్తానికి అధికార భాషగా ఎందుకు గుర్తించవలసి వచ్చింది? 1965 తర్వాత దాన్ని మాత్రమే దేశం మొత్తానికి అధికార భాషగా గుర్తించాలనే నిబంధనను రాజ్యాంగంలో ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చింది? తక్కిన దేశ భాషలకంటె దానికి కొంత అధిక ప్రచారం కలదన్న ఒక్క కారణం వల్లనే!

దేశం మొత్తంపై కొంత అధిక ప్రచారమే హిందీ ఘనత అయినప్పుడు, ప్రపంచం మొత్తంపైనే అధిక ప్రచారం కలిగివున్న కారణాన ఇంగ్లీషుకు మరెంత ఘనత వుండాలి? "ఎంత ప్రచారం వున్నా, ఇంగ్లీషు పర భాష" అని ఇందుకు హిందీ దురభిమానులు సమాధానం చెబుతారు నిజమే, అది పర భాష. కాని, హిందీ మాతృభాష కాని వారందరికి అది పరభాష కాదా? ఉదాహరణకు, తెలుగు వారికి ఇంగ్లీషు ఎంత పరభాషో హిందీ కూడా అంతే పరభాష!

ఈ విషయాలను మేము వ్రాయడం హిందీపై మాత్సర్యంతో కాదు; హిందీభాషాదురభిమానం పట్ల విద్వేషంతో! హిందీని అధికార భాషగా భారత రాజ్యాంగం గుర్తించింది! రాజ్యాంగంతో పాటు భారత ప్రజ కూడా గుర్తించింది. పోతే, మనం ఆక్షేపిస్తున్నది అధికార భాషగా ఇంగ్లీషును 1965 తర్వాత పనియోగించడం ఎంత మాత్రం తగదని హిందీ భాషా దురభిమానులు చూపుతున్న పట్టుదలను మాత్రమే!

హిందీ రాష్ట్రాల పరిపాలనే హిందీలో సక్రమంగా కొనసాగడంలేదు. అయినప్పుడు మొత్తం దేశం పరిపాలనను దానిలో జరపడం సాధ్యమా? సాధ్యమైనా, వాంఛనీయమా? వెంటనే దానికి మాత్రమే అధికార భాషా ప్రతిపత్తిని కట్టబెడితే, హిందీ మాతృభాష కానివారు చెక్కు సాధక బాధకాలకు లోనుకావలసి రాదా?

ఇట్టి కారణాలను పెక్కింటిని పురస్కరించుకొనే నాన్ - హిందీ ప్రాంతాలవారు 1965 తర్వాత కూడా హిందీకి సహభాషగా ఇంగ్లీషును మిగల్చాలని, ఇందుకు వీలు కలిగించగల విధంగా భారత రాజ్యాంగాన్ని సవరించాలని కోరారు. ఈ కోర్కె సమంజసమైనదని భారత ప్రభుత్వ నాయకులు గుర్తించారు ఇంతే కాదు ఈ నెల 7 వ తేదీని ముగిసిన పార్లమెంటు సమావేశంలోనే రాజ్యాంగ సవరణ ప్రతిపాదనను ప్రవేశ పెట్టగలమని చెప్పారు. వారి మాట ప్రకారం బిల్లును ప్రవేశపెట్టడం గత సమావేశంలో జరగకపోయే సరికి హిందీ భాషాభిమానుల పంతం చెల్లబోతున్నదేమో అని భయాందోళనలు కొందరికైనా కలగక పోలేదు.

ఈ భయాందోళనలు నిరాధారమైనవని నిన్న తిరుపతిలో అఖిలభారత యువజన మహాసభను ప్రారంభిస్తూ హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి స్పష్టం చేశారు. క్రిందటి సమావేశంలో చర్చకు రాని బిల్లు వచ్చే సమావేశంలో రాబోతున్నదని ఆయన ప్రకటించారు.

శ్రీ శాస్త్రి వివరించినట్టు, విచ్ఛిన్నకర ధోరణులు దేశంలో ప్రబలుతున్న ఈ సమయంలో ఇంగ్లీషుకు స్వస్తి చెప్పడమే జరిగితే, దేశం చిన్నాభిన్నమై పోగల ప్రమాదం మరింత పెరుగుతుంది. ఇంగ్లీషు విజాతీయ భాష అయినప్పటికీ మన దేశంలో జాతీయతకు అదే పునాదులను వేసింది. ఆధునిక వైజ్ఞానిక శాస్త్రాలలో మనం పురోగమించాలన్నా, పారిశ్రామిక విప్లవాన్ని సాధించాలన్నా, ఇంగ్లీషు భాషను మరింతగా దేశంలో ప్రచారం చేయాలి. దాన్ని కాదని, హిందీని మాత్రమే నమ్ముకొనడం దేనినో పట్టుకుని గోదావరిని ఈదడానికి ప్రయత్నించడమే కాగలదు.

బీహార్ రాష్ట్రంలో తుపాను బీభత్సం

పెక్కు నదులకు వరదలు
తంతి, విద్యుత్ రవాణా సౌకర్యాలు భగ్నం

పాట్నా, సెప్టెంబర్ 24—పెను తుపాను గాలులు, కుండపోతగా వర్షం కురియడంచేత, పశ్చిమ, దక్షిణ, బీహార్ రాష్ట్రంలో పెక్కుచోట్ల తంతి సౌకర్యాలు భగ్నమయ్యాయి విద్యుత్ సరఫరా బంద్ అయినది. రైళ్ల రాకపోకలు నిలిచిపోయినాయి. స్టీమర్ సర్వీసులు స్థగింపబడినవని నిన్న ఇక్కడకు అందిన సమాచారం తెలుపు జేస్తున్నది

ప్రచండ వాయువులు ఫలితంగా, కుమార్ పూర్ వద్ద గూడ్సుబండి పట్టాలు తప్పివడిపోయినది అంటున్నారు. పూర్ణియా జిల్లాలో పరవల రాకపోకలు నిలుపుదలజేశారు.

కతియార్ నుంచి చేరిన సమాచారం ప్రకారం, తుపాను ఉధృతం క్షీణిస్తున్నదని తెలుస్తున్నది

పూర్ణియా, సంతాల్ పరగణా, మాంగీర్ పాట్నా జిల్లాలలో, అనేక ఇళ్ళకు పైకప్పులు పగిలిపోయినాయి. ఈ ప్రాంతాలలో నదులు, వాగులు పొంగులు పారుతూ ప్రవహిస్తున్నాయి,

నేటి సాయంత్రం యిక్కడి వాతావరణం మెరుగుగానే ఉన్నది.

ఆంధ్ర యూనివర్శిటీ

వాల్తేరు, సెప్టెంబర్ 24—1962 బాచ్‌లో జరిగిన ఎం. ఓ. ఎ. థిసిస్ పరీక్షలో 2గురు రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు :—

ఫస్ట్‌క్లాస్ : లేదు.

సెకండ్‌క్లాస్ : 1437 38 39 43 44 46 48 49 50 52.

థర్డ్‌క్లాస్ : 1435 36 40 42 45 47 51 53 54 55.

"బ్యాంకింగ్ రంగము"పై గుంటూరు బ్రాంచీయ సదస్సు అక్టోబరు 23 నుంచి నెలరోజులు రెండవ శనివారం వరకు గ్యూడిల్లీలో జరగనున్నది.

ఆయిదు లక్షల ఏండ్లనాటి ఏనుగుల అస్థిపంజరాలు
—జపాన్‌లో దొరికిన వైనం

టోక్యో, సెప్టెంబర్ 24—ఒసాకా అభాతం సమీపంలో అయిదు లక్షల సంవత్సరాలనాటి ఏనుగుల అస్థిపంజరాలు ఇటీవల దొరికాయి. 1870 సంవత్సరంలో మొట్ట మొదటి సారిగా జర్మనీ పురాతత్వ పరిశోధకులొకరు ఇటువంటి అస్థిపంజరాలను జపాన్‌లో కనుగొన్నారు. ఆయన పేరు నౌమాన్. అందువల్ల ఈ ఏనుగులకు కూడా నౌమాన్ ఏనుగులు అని పేరు పెట్టారు.

ఒసాకా అభాతానికి పశ్చిమంగావున్న సీబో లంకలలో 12 మీటర్లలోతున గత శుక్రవారంనాడు నౌమాన్ ఏనుగుల అస్థి పంజరాలు మరికొన్ని బయల్పడినవి.

1870 లో నౌమాన్ ఈ ఏనుగుల దవడ ఎముకలను మాత్రమే కనుగొన్నాడు. అయితే ప్రస్తుతం ప్రప్రథమంగా పూర్తి అస్థి పంజరాలు దొరికినవి.

ఈ ఏనుగులు నాలుగవ భూపరిణామం సంభవించిన సమయంలో అంటే అయిదు లక్షల సంవత్సరాల నాడు జీవించి వున్నవట!

మొన్న దొరికిన అస్థి పంజరాలను జాగ్రత్తగా పరిశీలించితే ఇండియాలోను, ఆఫ్రికా ఖండంలోను నివసించే గజరాజులు జపాన్‌లో జీవించిన ఏనుగులు ఒకే కుటుంబానికి చెందినవా కావా అన్న సమస్య పరిష్కారమవుతుందని ఒసాకా విశ్వవిద్యాలయ పరిశోధకులు తెలియజేస్తున్నారు.

టీకా-టిప్పణి

మశూచి నిర్మూలన

మనదేశంలో అయిదారేళ్ళ కొకసారి వ్యాపించే భయంకర వ్యాధి మశూచికం. సింహళంవంటి చిన్న దేశాలలో సయితం పూర్తిగా నిర్మూలమైపోయిన ఈ వ్యాధి భారతదేశాన్ని ఇంకా పట్టుకుని పీడిస్తున్నది ప్రపంచంలో మశూచి కేసులు ఎక్కువగా సంభవిస్తున్నది మనదేశంలోనే. 1958 లో మొత్తం 2,45,973 మశూచి కేసులలో 2,20,713 కేసులు ఇండియా, పాకిస్తాన్‌లలోనే తటస్థించాయి.

చిత్రం ఏమిటంటే, సులభంగా నివారింపదానికి వీలైన వ్యాధులలో ఇదొకటి. దీనికి కావలసినదల్లా వాక్సీన్ మందు; అది అమ్మవారు కాదని, ఆధునిక వైద్యానికి లొంగి వచ్చే సాధారణ వ్యాధేనని ప్రజలలో విశ్వాసం.

మశూచి నిర్మూలనకు ఒక త్రివర్ష కార్యక్రమం నేడు ఆంధ్రప్రదేశ్‌లోను, మరికొన్ని రాష్ట్రాలలోను ప్రారంభమవుతున్నది. దీని తక్కిన ఖర్చు దాదాపు ఏడు కోట్ల రూపాయలను కేంద్రమే భరిస్తుంది. మనకు కావలసిన 45 కోట్ల యూనిట్ల వాక్సీన్ మందులో సోవియెట్ యూనియన్ 25 కోట్ల యూనిట్లను సరఫరా చేస్తున్నది.

మరొకసారి ఈ అంటువ్యాధి దేశంలో వ్యాపింపక ముందే ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా పూర్తి చేయడం అవసరం. దానికి ఎంత ధనం, ఎంత సిబ్బంది అవసరమైనా సరే వెనుదీయరాదు. టీకాలు ఇష్టంలేని ప్రజలను కానీనం ప్రయోగించి నిర్బంధించడానికి సయితం సంకోచించరాదు ప్రధాని నెహ్రూ చెప్పినట్టు మనకు రాజకీయ సమస్యలపై వున్న శ్రద్ధ ఇలాంటి ప్రాథమిక సమస్యలపై లేదు. ఈ పరిస్థితి మారాలి.

అయితే ఇలాంటి అంటువ్యాధులకు ఏవో నివారణ కార్యక్రమాలను అమలు చేయడం ఒక్కటే సరిపోదు. ఈ వ్యాధులకు మూలమైన కారణాలను కూడా నిశ్శేషంగా నిర్మూలించాలి. ముఖ్యంగా జనసమ్మర్దం హెచ్చుగా వుండే పట్టణాలలో పారిశుద్ధ్య పరిస్థితి దౌత్తిగా అధ్వాన్నంగా వున్నది. వ్యాధుల వ్యాప్తికి ఇది ప్రధాన కారణం. ఈ పరిస్థితిని మెరుగు పరచడానికి చర్యలు గైకొన నంతకాలం అంటువ్యాధుల నివారణ చర్యలు పూర్తిగా జయప్రదం కానేరవు.

నేపాల్ వైఖరి

ఇండో-నేపాల్ సంబంధాలు మెరుగుకావడం రాజు మహేంద్రకు ఇష్టంలేదని మరొకసారి రుజువైంది. ఇటీవల శ్రీ హృషీకేశ్ షా ఢిల్లీవచ్చి జరిపిన చర్చల ఫలితంగా, నేపాల్ వైఖరిలో మార్పు రాగలదని భారత ప్రభుత్వం ఆశించింది. ఈ ఆశ అడియాసేనని స్పష్టమైంది, నేపాల్ పట్ల ఇండియాకు సుహృద్భావం వున్నదని విశ్వసించిన శ్రీ షాను విదేశాంగ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం, భారత వ్యతిరేక ప్రచారానికి నాయకుడైన డాక్టర్ తులసిగిరికి ఆ పదవిని కట్టబెట్టడం ఇందుకు నిదర్శనం

నేపాల్ రెండు పెద్ద రాజ్యాలమధ్య వున్నది. పైగా ఈ రెండు రాజ్యాలకు తీవ్ర వివాదా లేర్పడ్డాయి. ఈ పరిస్థితిలో నేపాల్ అనుసరించవలసినది ఛచ్ఛతమైన సమస్య వైఖరి. దురదృష్టవశాత్తు, నేపాల్ "రాజస్థానం" చైనావైపు మొగ్గు చూపుతున్నది. శతాబ్దాల తరబడి తనకు ఇండియాతో వున్న సన్నిహిత సంబంధాలను, అమెరికా తరవాత తనకు అధికంగా సహాయం చేస్తున్న ఇండియాకేసిన్న సంగతిని అది విస్మరిస్తున్నది.

చైనా ఇండియాకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌ను మంచి చేసుకుంటున్నదే, నేపాల్‌ను కూడా మంచి చేసుకుంటున్నది. టిబెట్‌లో నేపాలీ పర్యటకులకు ఎన్నో సౌకర్యాలను అది కలుగజేస్తున్నదట ఈ మెరుచెయ్యలకు నేపాల్ భ్రమసి, చైనా, తన కేదో ఒరగబెడుతుందని భావిస్తే ఇండియా పొందిన అభాగ్యమే వాటికి జరగగలదు. అంతే కాదు, చైనా దురాక్రమణ వైఖరిని ఇండియా గమనించి నిర్భయంగా ఎదుర్కొన గలుగుతున్నది. చైనా దృష్టి నేపాల్‌మీదనే జరగడం జరిగితే ఆ దేశం మాదిరేలాంటి అనుభవానికి కారణం

నిమిషాలలోపని. ఇది నేపాల్ నాయకులు ఎంత త్వరలో గ్రహింపగలిగితే వారికిఅంత శ్రేయస్కరం.

ఏడు చేపల కథ

పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి పరిస్థితి 1961-62 సంవత్సరంలో నిరుత్సాహజనకంగా వుండడానికి ఒకకారణం రవాణా సదుపాయాలు కొరవడడమేనని రిజర్వు బ్యాంకు నిన్న విడుదలచేసిన వార్షిక నివేదిక తెలుపుతున్నది. రైల్వే వ్యాగన్లు బారినన్ని లేకపోవడంవల్ల ఉత్పత్తి కుంటువడుతున్నదని ప్రభుత్వం ప్రకటించడం కూడా చాలా సార్లుజరిగింది.

ఇది నిజమేనా? నిజమైతే ఇందుకు బాధ్యత ఎవరిది? అధికారుల అలక్ష్యం కొంతవరకు దీనికి కారణం కాదా?

ఉదాహరణకు నాగపూర్‌లోని మోతీబాగ్, కాలమ్నా రైల్వేయార్డులలో 18 నెలలనుంచి 125 రైల్వే వ్యాగన్లు ఊరికే పడివున్నవట. ఇవి అలా వూరికే వుండిపోవడంవల్ల ప్రభుత్వానికి కలిగిన నష్టం విలువ దాదాపు 40 లక్షలు.

ఇవి అలా ఊరికే ఎందుకు ఉండిపోవలసి వచ్చింది? వాటిని కలపడానికి "కప్లింగ్స్" లేవు. "కప్లింగ్స్" ఎందుకులేవు? వ్యాగన్లను తయారు చేసిన వారికి "కప్లింగ్స్" కూడా కావాలని రైల్వే అధికారులు చెప్పలేదట. రైల్వే అధికారులు అలాగని ఎందుకు చెప్పలేదు?...ఇలా ప్రశ్నలు వేసుకుంటూ పోతే రాజుగారి ఏడుగురి కొడుకులు, ఏడు చేపల కథ తయారవుతుంది.

"కప్లింగ్స్" లేని వ్యాగన్లను సరిచూచుకొనకుండా రైల్వే అధికారులు ఎందుకు తీసుకున్నారో, ఇంత కాలంగా వాటిని సరిచేయించకుండా వృథాగా ఎందుకు అట్టే పెట్టారో తెలియదు. మరి రవాణా సదుపాయాలు కొరతగా ఉన్నాయనుకోవాలా? అధికారులలో శ్రద్ధాసక్తులు కొరతగా వున్నాయనుకోవాలా?

పంజాబ్ వరదలు

మృతులసంఖ్య 17 వరకు చేరినట్టు వార్త

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 24—పంజాబ్ వరదలలో, అమృతసర్ జిల్లాలో ఇల్లు కూలడంవల్ల మరిఆయిదుగురు మరణించారు. వీరితో మృతులసంఖ్య పదిహేడువరకు చేరింది.

ఇళ్ళుకూలిన సంఘటనలలో మొన్న ఈ జిల్లాలో ఏడుమందిమంది, అంబాలాలో నలుగురు మరణించినట్టు నిన్న వార్తలందాయి.

రావీనది పొంగడం వల్ల ఘన్సీ సమీపంలో, గట్టును తెంచుకొని ప్రవహించిన ఫలితంగా అత్‌నాలా తహసీల్ ప్రాంతంలో కనీసం ఇరవై గ్రామాలు మునిగిపోయినవని అమృతసర్‌నుంచి అందినవార్తలు తెలుపుతున్నాయి. ఆ ప్రాంతమంతా ఒక పెద్దసరస్సులా మారిపోయినదని, అక్కడ పండలాది ప్రజలు మార్గాంతరం లేక చెట్ల కొమ్మలపైకి ఎక్కితల దాచుకున్నారని తెలుస్తున్నది.

అంబాలా జిల్లాలో 315 గ్రామాల ముంపు

అంబాలా తహసీల్‌లో వున్న 325 గ్రామాలలోను 315 గ్రామాలలో ఒకటి నుంచి నాలుగడుగుల వరదనీరు నిలచి వున్నది. అక్కడ పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు తెలియచ్చింది.

అంబాలా-హిస్సార్ రోడ్లు పెంబడి, ఇస్మాయిలాబాద్ గ్రామంనుంచి పేగ్లి వైపాను గ్రామంవరకు సుమారు పది మైళ్ళ పొడవునున్న వరద ప్రవాహంలో ఆప్రాంత మంతటగల పంటలు జలమయమైనవి.

పంజాబ్ వ్యవసాయ శాఖ ఉప మంత్రి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో వరద ప్రమాదంవల్ల 1.50 లక్షల ఎకరాల భూమి పాడైపోయినదని ఈ నష్టం మూడు కోట్ల రూపాయలుండవచ్చునని చెప్పారు.

ప్రధాని నెహ్రూ ఘనా పర్యటన వాయిదా

లాగోస్, సెప్టెంబర్ 24— ఘనా ప్రభుత్వం అభ్యర్థనపై ప్రధాని నెహ్రూ తన ఆఫ్రికా పర్యటనను వాయిదా వేసుకొన్నారని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఘనాలో సంభవించిన తాజా పరిణామాల రీత్యా తాను నైజీరియాలో మూడురోజులు గాక నాలుగురోజులుపాటు గడపడానికి వీలు కలుగవచ్చునని ప్రధాని నెహ్రూ నిన్న తెలియ జేశారు.

ఇది ఇలా వుండగా ఘనాలో మొన్న రాత్రి బాంబు ప్రేలుళ్ళు విద్రోహ చర్యలు సంభవించడంవల్ల ప్రెసిడెంట్ ఎన్‌క్రూమా ఆత్యయక పరిస్థితిని ప్రకటించారు.

సెప్టెంబర్ 29 న కయిరో సందర్శన

కయిరో, సెప్టెంబర్ 24— ప్రధాని నెహ్రూ సెప్టెంబర్ 29 వ తేదీన ఇక్కడకు వచ్చి ప్రెసిడెంట్ నాసర్‌తో చర్చలు జరుపుతారని భారతీయ దౌత్య కార్యాలయం ప్రతినిధి నిన్న ప్రకటించారు.

శ్రీ ముర్రార్జీ దేశాయ్: అటావా ఆగమనం

అటావా, సెప్టెంబర్ 24 — ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నిన్నరాత్రి వాషింగ్టన్ నుంచి ఇక్కడకు వచ్చారు ఆయన ఇక్కడ రెండు రోజులపాటు పర్యటిస్తారు.

కెనడా ప్రభుత్వం ఆహ్వానంపై వచ్చిన శ్రీ దేశాయ్‌కు న్యాయశాఖా మంత్రి శ్రీ డోనాల్డ్ ఫ్లెమింగ్, మాజీ ఆర్థిక మంత్రి ప్రభృతులు స్వాగత మిచ్చారు

శ్రీ దేశాయ్ కెనడా ఆర్థిక మంత్రి శ్రీ జార్జి నౌలెండ్ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ జాన్‌హీన్, కెనడా బ్యాంకి గవర్నర్ లూయిస్‌రాన్‌మిన్‌స్కీ తదితర ఉన్నతాధికారులతో చర్చలు జరిపి బుధవారం నాడు ఇండియాకు తిరిగి వెళ్ళిపోతారు.

పాత ముస్లింలీగ్‌ను వెంటనే సమావేశపరచాలని ముస్లిం లీగ్ నాయకుడు సర్దార్ బహదూర్‌ఖాన్ ఒక ప్రకటన చేసినట్టు కరాచీ వార్త.

ప్రముఖులతో వ్యక్తి

సమారు ఇరవై సంవత్సరాలనాటిసంగతి. రాజమండ్రి, నవభారతి గురుకులంలో కృష్ణశాస్త్రిగారికి సన్మానం జరుగుతున్నది. ఆ సందర్భంలో "కన్యాశుల్కం"లోని కొన్ని రంగాలు ప్రదర్శిత మయ్యాయి. బుద్ధావధానులుగా గిరీశం వ్రాసిన ఉత్తరాన్ని రామప్పంతులు చదువుతున్న ఘట్టం వచ్చింది. ఆ ఘట్టలో మధురవాణి నవ్వుతుంది. ఆ నవ్వు సన్నగా, చిన్నగా ప్రారంభమైంది. పోను పోను మహోద్ధతంగా, పెనుగాలిలా, ఉప్పెనలా, వరదలా ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేసింది. గుక్క తిప్పుకొనడానికి వీలులేకుండా ముంచెత్తివేసింది.

బహుశా, ఆనాడు గురుజాడ అప్పారావుగారే బ్రతికివుంటే, ఆ ప్రదర్శనాన్ని చూసి వుంటే, తాను భావించి, సృష్టించిన మధురవాణి పాత్రకు అంత తక్కువ మూర్తి కట్టిన ఆ వ్యక్తిని కౌగిలించుకుని వుండురో, జోహారు లర్పించి వుండురో. ఎందుకంటే ఆ నవ్వులో "కన్యాశుల్కం" నాటక సారాంశమంతా యిమిడివుంది. లోకంలోని రామప్పంతుళ్ళమీద. బుద్ధావధానుల మీద గిరీశాలమీద, "అబ్బర్డిటీ"లమీద ఆ నవ్వు ఒక విసుర్పు. లోకం పోకడను చూసి మహాకవి పొందిన వేదనకు, సానుభూతికి ఆ నవ్వు ఒక ప్రతిధ్వని. అనాటి మధురవాణి నవ్వులో మహాకవి హృదయమే అవిష్కృతమైంది.

ఆవేళ మధురవాణి పాత్ర ధరించిన శ్రీ స్థానం నరసింహారావు అప్పటికి ఇరవై యేళ్ళుగా స్త్రీ వేషాలు ధరిస్తూ, రసిక హృదయాల నలరిస్తూనేవున్నారు; నత్యభామ చిత్రాంగి, రోషనార - ఏ పాత్ర ధరించినా ఆయా నాటకాల రచయితలు సయితం ఊహించని విధంగా పాత్రోన్మీలనం చేస్తూనే వున్నారు; స్త్రీత్వంలోని అసంఖ్యమైన వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూనే వున్నారు.

స్థానంవారికి నటన కేవలం వృత్తికాదు; ఆరోక తపస్సు, సాధన. అందుచేతనే, ఆయన నటన రంగస్థల పరిధికి, నాటకం ఇతివృత్తానికి పరిమితం కాక, మానవ హృదయపు అంతరాంతరాలను శోధించే అన్వేషణగా, స్వజనాత్మకంగా సాగింది.

శ్రీ స్థానం నరసింహారావు 1902 వ సంవత్సరంలో సెప్టెంబరు 25 వ తేదీన బాపట్లలో జన్మించారు. 1920 లో తెనాలి, శ్రీరామ విలాస సభలోచేరి రంగస్థల జీవితాన్ని ప్రారంభించారు దాదాపు నలభైసంవత్సరాలపాటు శ్రీ వేషాలకు స్థానం వారిదే అగ్రస్థానం అనేవిధంగా నాటక రంగాన్ని ఏలారు. ఆయన పాల్గొన్న నాటక ప్రదర్శనాలు మూడువేలవరకు వుంటాయి. 32 బంగారు పతకాలు పొందారు. 1926లో నరసాపురంలో "నటకౌపీనం" బిరుదాన్ని. 1931 లో హరీంద్రనాథ్ ఛట్టోపాధ్యాయ నుంచి "ఆంధ్ర బాలగంధర్వ" బిరుదును, 1960 లో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నుంచి "నాటకకళాప్రపూర్ణ" బిరుదాన్ని పొందారు. ఇంకా ఎన్నో సందర్భాలలో ఎన్నో బిరుదాలు, సన్మానాలు, బహుమానాలు, ప్రముఖ కళావేత్తల ప్రశంసలు పొందారు. అన్నిటిలోకి తలమానికమైనది రాష్ట్రపతి ఇచ్చిన "నర్మశ్రీ" బిరుదం. అన్నిటిలోకి పేర్కొన దగినది డాక్టర్ రాధాకృష్ణన్ ప్రశంస: "ఇప్పటికీ స్త్రీలు సిగ్గుతో తలవంచుకునేంత మనోహరంగా శ్రీ స్థానం శ్రీ వేషం ధరిస్తారు." అని రాష్ట్రపతి ఒకానొక సందర్భంలో అన్నారు.

స్త్రీ వేషాలను పురుషులు ధరించే ఆచారం దాదాపు అంతరించినట్టే. ఈ కాలపు అభిరుచులకు అది తగినదికూడా కాకపోవచ్చు కాని, ధరించినది ఏ పాత్ర అనికాక, ఆయన నటనలో చూపిన భావుకతను, వైదుష్యాన్ని బట్టి స్థానంవారి విలువను అంచనా వేయాలి.

రంగస్థలం నుంచి కొంత కాలంగా విరమించుకున్నా, నాటక కళలో లయన అనుబంధం తెగిపోలేదు. ఆకాశవాణి ద్వారా ఉద్యోగ దర్శంగానైనా ఆయన అనేక నటీనటులకు దర్శకత్వం, మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఆరవై యేళ్ళు నిండినయీ నాడు కూడా, తాను నేర్చిన విద్యామృతాన్ని ఇతరులకు కూడా పంచాలనే మోహపీ స్వభావం లయనలో తొలగిపోలేదు.

నిన్న రాజధానిలో శ్రీ స్థానంవారికి జరిగిన సన్మానంలో ఆయనకు ఆంధ్రదేశం ఋణం తీరిపోయినట్టు కాదు. స్థానంవంటి నాటక కళావేత్తలు ఎందరైనా దేశంలో ఆవిర్భవించడానికి అనువైన వాతావరణాన్ని కల్పించాలి. ఆయనకోరినట్టు "కళాసాధన కేంద్రం" నెలకొనాలి. ఉచూరా నాటకశాలలు ఏర్పడాలి. దానికి చైతన్యం ప్రజలలో పెల్లుబికియాలి. అప్పుడే శ్రీ స్థానం నరసింహారావువంటి కళాకారుల కృషి సార్థకమై ముందు తరాలకు వెలుగు చూపుతుంది.

షమీర్‌పేట చెరువుకు గండ్లు

పరిసర గ్రామాలలో పంటలకు తీవ్ర నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24— ఇటీవల సంభవించిన అధిక వర్షాలకు హైదరాబాద్ జిల్లా బాగా దెబ్బతిన్నది. జిల్లాలో అతి పురాతనమైనది, పెద్దది అయిన షమీర్‌పేట చెరువు కట్టకు గండ్లు పడిన ఫలితంగా షమీర్‌పేట గ్రామంనుంచి ఉద్దమర్రి వరకు జలమయమై ఆ ప్రాంతంలో భూములు మునిగిపోయాయి. పంటలుకూడ బాగా దెబ్బతిన్నాయి.

అలియాబాద్‌కు చెందిన ఒక యువకుడు షమీర్‌పేట కాలువను తన సైకిల్‌తోపాటు దాటుతుండగా ప్రవాహంవచ్చి అందులో కొట్టుకొని పోయినట్టు తెలియవచ్చింది.

పల్లపు ప్రాంతాలలో వున్న వందలాది ఇళ్ళు నీట మునిగాయి. మేడ్‌చల్ తాలూకాలో సుమారు ఏభయి గ్రామములకు పరస్పరం రవాణా సౌకర్యాలు కోల్పోయాయి. హైదరాబాద్ - కరీంనగర్‌రోడ్డుపై రాకపోకలు నిలిపివేయబడినాయి. మేడ్‌చల్ తాలూకాలోని అన్ని చెరువులు పొంగి వున్నాయి.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు (ఎమ్. ఎల్. ఎ.) కొంతమంది కార్యకర్తలతో షమీర్‌పేట చెరువును, గ్రామాన్ని సందర్శించారు. ఈ చెరువును రిపేరు చేయించాలని, వరదలవల్ల దెబ్బతిన్న గ్రామస్తులకు సహాయపడిని మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సుకర్ణో సతీమణి పెకింగ్ రాక

పెకింగ్, సెప్టెంబర్ 24—ఇండోనీసియా అధ్యక్షుడు సుకర్ణో సతీమణి మేడమ్‌హార్తిని సుకర్ణో నిన్న ఇక్కడకు వచ్చారు, ఈమె చైనాలో పదిరోజులు వుంటారు. విమానాశ్రయంవద్ద శ్రీమతి సుకర్ణోకు చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు లీ - షా - చీ నాయకత్వానగల ఆహ్వానసంఘం మన స్వాగత మిచ్చింది ఆహ్వాన సంఘంలో ప్రధాని చౌ - ఎన్ - లై, విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ - యీ లు వున్నారు.

అక్టోబరు ఒకటవ తేదీని జరుగనున్న చైనా జాతీయ దినోత్సవాలలో మేడమ్ సుకర్ణో ముఖ్య అతిథులలో ఒకరుగా పాల్గొంటారు.

"మశూచి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి"

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24—

మశూచి నిర్మూలన కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో ప్రజలు సహకరించాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌లు విజ్ఞప్తి చేశారు.

మశూచి నిర్మూలన దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఒక సందేశమిస్తూ ఇలా అన్నారు:

"సెప్టెంబరు 25 వ తేదీన మశూచి నిర్మూలన దినోత్సవం జరుగుతున్నది. ప్రపంచంలోని పెక్కు దేశాలలో ఈ వ్యాధి నిర్మూలించబడినా మన దేశంలో ఇంకా చాలా చోట్ల వుంది.

"ఈ వ్యాధిని నిర్మూలించడానికి తీవ్ర కృషి అవసరం. ఆరోగ్య సాంఘిక కార్యకర్తలు, అధికార అనధికారులు, మునిసిపాలిటీలు, పంచాయతీలు ఇందుకు సమైక్యంతో కృషి జరపాలి. ఈ కార్యక్రమంలో ప్రతివ్యక్తి సహకారంకూడా కావాలి. దీనికి దేశమంతా సహకరించగలదని ఆశిస్తున్నాను"

జాకిర్ హుస్సేన్ సందేశం

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ తన సందేశంలో ఇలా అన్నారు:

"ఈ మశూచి వ్యాధి ఇండియాలో ఎక్కువగా వున్నట్టు తోస్తున్నది ఈ వ్యాధిని నిర్మూలించడం అవసరం. మన తృతీయ ప్రణాళికలో కూడా ఈ పథకం చేర్చబడింది.

"అయితే ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి ప్రజలు అధికారులతో హృదయపూర్వకంగా సహకరించాలి.

'ప్రజలు ఈ విషయంలో తమబాధ్యతను గుర్తించగలరని ఆశిస్తున్నాను.'

డాక్టర్ సుశీలా నయ్యర్ సందేశం

కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ తన సందేశంలో ఇలా పేర్కొన్నారు:

"ఈ సందర్భంలో సూటికి 80 మంది పైగా ప్రజలు టీకాలు వేయించుకొనగలరని ఆశిస్తున్నాను.

"ఇతర దేశాలు సాధించిన దానిని మనం ఎందువల్ల సాధించలేమో నాకు తెలియడం లేదు. తృతీయ ప్రణాళిక ముగిసే నాటికి మశూచి వ్యాధి ఒక పీడ కలగా మాత్రమే మిగిలాలి."

గవర్నర్ శ్రీ నగేష్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబ

ఆంధ్రజ్యోతి వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

ఉత్తమ సాహిత్య పరిచయం

శ్రీరిక వేళలో ఏ పత్రికో, పుస్తకమో చదువుకొనడం చాలమందికి అలవాటు. పిల్లికి చేపకు మరీ చదువుతారు కొందరు. ఎక్కువ చదువరం అనే అలవాటు ఇప్పుడిప్పుడే పెంపొందుతున్నది కొందరు బైత్రలలో తెచ్చుకొంటున్నారు కొందరు కొనుక్కొని స్వంత గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకొంటున్నారు

పత్రికల సంఖ్య పెరిగింది పుస్తకాల ప్రచురణ సంస్థల సంఖ్యకూడా పెరిగింది పత్రికలు, పుస్తకాలు కుప్పతెప్పలుగా ప్రచురింపబడుతున్నాయి. తెలుగులో సగటున రోజుకొక పుస్తకమయినా విడుదలవుతున్నది

వీటిలో నాటికలు, నాటకాలు, కథలు గాథలు, కవిత, కావ్యాలు, వ్యాసాలు, ఉపన్యాసాలు, నవలలు-సాంఘికాలు, చారిత్రకాలు, పౌరాణిక, జానపదాలు అనేక శాఖోపశాఖలుగా వెలువడుతున్నవి ప్రేమ, నీతి, న్యాయం, త్యాగం, భక్తి, ఆకలి, సిద్ధాంతం, విజ్ఞానం, హాస్యం, వ్యంగ్యం డిటెక్టివ్-అనేక రూపాలలో ఈ సాహిత్యం పుంటున్నది

ఈ చెడువారి అంగా సాహిత్యం చేసినా అనేది ప్రశ్న ఈ ప్రశ్నకు జవాబుగా మరొక ప్రశ్న వస్తుంది అసలు సాహిత్యం చదవడం ఎందుకు? ఏది సాహిత్యము? అనేది సాహిత్య ప్రయోజనం ఏమిటి? ఎవరు సాహితీవేత్తలు, ఉత్తమమైన సాహిత్యానికి కొలబద్ద ఏమిటి

ఇటువంటి ప్రశ్నలు మనకు అనవసరం. మనకు సంబంధించినంతవరకు సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ఎందుకు? ఏ సాహిత్యంతో పరిచయం కల్పించుకోవాలి అనేదే ఆలోచిస్తున్నాము.

మనిషికి జన్మతః కొంత విజ్ఞానం, తెలివితేటలు, చూసి నేర్చుకొనే ప్రపంచ జ్ఞానం. లోకికం వుంటాయి. వాటిని ఆధారంగా తన చదువుతో, అనుభవాలతో, ఆలోచనా శక్తితో, సహజ జిజ్ఞాసతో సంఘంలో ఒక పరిధికి లోబడి బ్రతుకు గడుపుతున్నాడు మనిషి ఈ బ్రతుకును పరిపూర్ణం గావించడానికి ఉన్నవించిన ప్రక్రియే సాహిత్యం.

పరిసరాల ద్వారా, ఉద్యోగ వ్యవహారాల రీత్యా లభించలేని కొత్త విజ్ఞానాన్ని, కొత్త అనుభూతులను కలిగిస్తూ జీవన గమ్యానికి మార్గ దర్శకత్వం వహించగల చేసే సాహిత్యం.

నేడు వెలువడే సాహిత్యంలో పవిత్ర ప్రేమకు చదువు లైంగిక కాముక కార్య కలాపాలను, ఆత్మోన్నతి ఆధ్యాత్మికి చింతనకు మారు ఆకోగతిని. ఉత్తమ సంస్కారానికి బదులు జుగుప్సాపూరిత అభిరుచులను, మానసిక ఆహ్లాదం స్థానే వెకిలితనాన్ని ప్రశస్తంచే విషపూరిత దృశ్యాలుగల పుస్తకాలు లేకబోలేదు.

కేవలం కాలక్షేపం కొరకే చదువుతున్నా, ఆ చదివే సాహిత్యాన్ని ఎన్నుకోవడంలోనే తగిన శ్రద్ధచూపాలి. మనసును అలరకానికి పుళ్ళుచేదే, ఆలోచనలను పెచదారులు తొక్కించేవి. నీతి పేరుతో అవినీతిని ప్రోత్సహించేది. కేవలం ఆనందానికే నడుంగా భయోత్పాతాన్ని కలిగించే సాహిత్యాన్ని కాదు ఎంచుకొనవలసినది. మనం చదువును, అమూల్యసమయాన్ని, శక్తినీ వెచ్చిస్తున్నాము అందుకు ప్రతిఫలం ఇది కాదు!

కొందరు ఉత్తమ సాహిత్యం రుచి చూస్తూనేవున్నా, ఆ రుచి ఎల్లాంటిదో చెప్పలేని స్థితిలో వున్నారు. ఉదాహరణకు ఒకరు ఒక నవల చదువుతారు. అది ఉన్నత శ్రేణికి చెందినదే. ఉత్తమమైనదే. కాని, అంత కిష్టపడి అన్ని భావాలూ అంతకాలం ఎడతెగక చదవ వలసి వచ్చినదో ఆ వ్యక్తికి అర్థం కాదు. ఆ రసంలో తాను పొందిన అనుభూతి ఏమిటో చెప్పలేరు. అందులోని పాత్రలు, స్వభావాలు ప్రస్తుతానికి తమ జీవితానికి అన్వయించుకోలేరు. మరొక తరహా వారు పూర్తిగా ఇందుకు తలక్రిందులుగా వుంటారు. ఆ నవల చదివి, ఆ ఫలానా పాత్ర తానే అయినట్టు, లేక అలా అవాలనుకొంటూ, తనే ఆ పాత్రగా నిత్యజీవితంలో అభినయించలేరు. ఈ రెండు దృశ్యాలూ ప్రమాదకరమైనవే.

కొందరు ఇంతలావు పుస్తకాన్ని ఇష్టే చదివేస్తారు. "ఇంతేనా!" అని చప్పరిస్తారు. ఆ యింతా ఏమిటో చెప్పలేరు. వారు పుస్తకం పుటలు తిరగేస్తూచదివారేకాని, పరిశీలించలేదు పరిశీలనాత్మక దృష్టితో చదవనిదే ఎందుకు కాలం వృథాచేయడం? చెరకు గడలు అందరూ నములుతారు. కణుపులతోసహా నమలేస్తారు. కాని చెరకు రసం రుచి ఎక్కడ ఎల్లా వున్నదో కొందరే చెప్పగలుగుతారు.

నిత్యజీవితంలో అనేక సంఘటనలను ఎదుర్కొనవలసి వస్తుంది. అనేక విషమ ఘటియలను అనుక్షణం తట్టుకొనవలసి వస్తుంది. ఏమీ తోచక, నిశ్శబ్దాన్ని పరించవలసి వస్తుంది. మనను శూన్యమై, అలసిపోవలసి వస్తుంది. బ్రదుకు నిస్తేజం కాగా, నీరసంగా గడ్డూరుపలసివస్తుంది ఇటువంటి పట్టులనే ధైర్యస్థైర్యాలతో పోటీని ఆధిగమించగలిగి మానసిక పుష్టిని కలిగించేది. చైతన్యాన్ని చిరునగవునూ చిందించేది సాహిత్యం. ఆటువంటి ఉత్తమ సాహిత్యాన్నే ఎంచుకొని చదవాలి. అందరూ ఇల్లాంటి దృక్పథంతోనేవుంటారా, ఏదో కాలక్షేపానికే చదువుతారుగాని అనే పిడివాదం అర్థరహితమైనది.

మనిషి సంస్కారాన్ని పెంపొందింపచేయలేనిది ఏమి సాహిత్యం? విజ్ఞానానికి తోడు మరింత జ్ఞానాన్ని ప్రోది చేయడం సాహిత్యకర్తవ్యం. ఆటువంటి శక్తిమంతమయిన సాహిత్యాన్నే పరిచయం చేసుకోవాలి.

కనుక, కాకతాళీయంగా ఏదో చేతికందిన పుస్తకాన్ని చదివి అవతల పారవేయడం కాకుండా, ఒక ప్రయోజనంతో - సంస్కారాన్ని పెంపొందింప జేసుకోవడానికి, మానసిక ఆంతస్తును, జిజ్ఞాసను ఉద్దీపింప జేసుకోవడానికి, కొత్త విజ్ఞానంతో బ్రతుకును ప్రదీప్తం చేసుకోవడానికి - సాహిత్యాన్ని చదవాలి కేవలం చదవడమే కాదు అందున జీవిత లోతులను అన్వేషించుకోవాలి. జీవన గమ్యాన్ని అవగాహనం చేసుకోవాలి, కొత్త పుంతలను పరిశీలించాలి.

పత్రికలు పెరగడంతో పాటు, పుస్తక ప్రచురణ సంస్థల సంఖ్య హెచ్చడంతోపాటు, ప్రభుత్వంకూడా పూనుకొని సాహిత్య ఎకాడమీలు ఏర్పరచింది. ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించడానికి బహుమతులు తదితర రూపాలలో కృషి సాగిస్తున్నది. సాహిత్య సంపదికీ విస్తృత ప్రాతిపదికలను ఏర్పరస్తున్నది. ఈ అవకాశాల నన్నిటినీ సరిగా సద్వినియోగ పరచుకొని, ఉత్తమ సాహిత్యంతో అవినాభావ సంబంధం కల్పించుకొనడం అవసరం.

సమాజాభ్యుదయం: మహిళలు వహించదగు పాత్ర

రచయిత్రులకు మనవి

సమాజాభ్యుదయానికి నేడు కొనసాగుతున్న కృషిలో మహిళలు వహించదగు పాత్రను గురించి రచయిత్రులు తమ తమ అభిప్రాయాలను 200 మాటలకు మించకుండా వ్యాస రూపంలో వ్రాసి పంపవలసిందని కోరుతున్నాము —ఎడిటర్.

శ్రీమతి
ఏ. అన్నపూర్ణాదేవి

సంస్కారానికి బదులు జుగుప్సాపూరిత అభిరుచులను, మానసిక ఆహ్లాదం స్థానే వెకిలితనాన్ని ప్రశస్తంచే విషపూరిత దృశ్యాలుగల పుస్తకాలు లేకబోలేదు.

కేవలం కాలక్షేపం కొరకే చదువుతున్నా, ఆ చదివే సాహిత్యాన్ని ఎన్నుకోవడంలోనే తగిన శ్రద్ధచూపాలి. మనసును అలరకానికి పుళ్ళుచేదే, ఆలోచనలను పెచదారులు తొక్కించేవి. నీతి పేరుతో అవినీతిని ప్రోత్సహించేది. కేవలం ఆనందానికే నడుంగా భయోత్పాతాన్ని కలిగించే సాహిత్యాన్ని కాదు ఎంచుకొనవలసినది. మనం చదువును, అమూల్యసమయాన్ని, శక్తినీ వెచ్చిస్తున్నాము అందుకు ప్రతిఫలం ఇది కాదు!

కొందరు ఉత్తమ సాహిత్యం రుచి చూస్తూనేవున్నా, ఆ రుచి ఎల్లాంటిదో చెప్పలేని స్థితిలో వున్నారు. ఉదాహరణకు ఒకరు ఒక నవల చదువుతారు. అది ఉన్నత శ్రేణికి చెందినదే. ఉత్తమమైనదే. కాని, అంత కిష్టపడి అన్ని భావాలూ అంతకాలం ఎడతెగక చదవ వలసి వచ్చినదో ఆ వ్యక్తికి అర్థం కాదు. ఆ రసంలో తాను పొందిన అనుభూతి ఏమిటో చెప్పలేరు. అందులోని పాత్రలు, స్వభావాలు ప్రస్తుతానికి తమ జీవితానికి అన్వయించుకోలేరు. మరొక తరహా వారు పూర్తిగా ఇందుకు తలక్రిందులుగా వుంటారు. ఆ నవల చదివి, ఆ ఫలానా పాత్ర తానే అయినట్టు, లేక అలా అవాలనుకొంటూ, తనే ఆ పాత్రగా నిత్యజీవితంలో అభినయించలేరు. ఈ రెండు దృశ్యాలూ ప్రమాదకరమైనవే.

కొందరు ఇంతలావు పుస్తకాన్ని ఇష్టే చదివేస్తారు. "ఇంతేనా!" అని చప్పరిస్తారు. ఆ యింతా ఏమిటో చెప్పలేరు. వారు పుస్తకం పుటలు తిరగేస్తూచదివారేకాని, పరిశీలించలేదు పరిశీలనాత్మక దృష్టితో చదవనిదే ఎందుకు కాలం వృథాచేయడం? చెరకు గడలు అందరూ నములుతారు. కణుపులతోసహా నమలేస్తారు. కాని చెరకు రసం రుచి ఎక్కడ ఎల్లా వున్నదో కొందరే చెప్పగలుగుతారు.

నిత్యజీవితంలో అనేక సంఘటనలను ఎదుర్కొనవలసి వస్తుంది. అనేక విషమ ఘటియలను అనుక్షణం తట్టుకొనవలసి వస్తుంది. ఏమీ తోచక, నిశ్శబ్దాన్ని పరించవలసి వస్తుంది. మనను శూన్యమై, అలసిపోవలసి వస్తుంది. బ్రదుకు నిస్తేజం కాగా, నీరసంగా గడ్డూరుపలసివస్తుంది ఇటువంటి పట్టులనే ధైర్యస్థైర్యాలతో పోటీని ఆధిగమించగలిగి మానసిక పుష్టిని కలిగించేది. చైతన్యాన్ని చిరునగవునూ చిందించేది సాహిత్యం. ఆటువంటి ఉత్తమ సాహిత్యాన్నే ఎంచుకొని చదవాలి. అందరూ ఇల్లాంటి దృక్పథంతోనేవుంటారా, ఏదో కాలక్షేపానికే చదువుతారుగాని అనే పిడివాదం అర్థరహితమైనది.

మనిషి సంస్కారాన్ని పెంపొందింపచేయలేనిది ఏమి సాహిత్యం? విజ్ఞానానికి తోడు మరింత జ్ఞానాన్ని ప్రోది చేయడం సాహిత్యకర్తవ్యం. ఆటువంటి శక్తిమంతమయిన సాహిత్యాన్నే పరిచయం చేసుకోవాలి.

కనుక, కాకతాళీయంగా ఏదో చేతికందిన పుస్తకాన్ని చదివి అవతల పారవేయడం కాకుండా, ఒక ప్రయోజనంతో - సంస్కారాన్ని పెంపొందింప జేసుకోవడానికి, మానసిక ఆంతస్తును, జిజ్ఞాసను ఉద్దీపింప జేసుకోవడానికి, కొత్త విజ్ఞానంతో బ్రతుకును ప్రదీప్తం చేసుకోవడానికి - సాహిత్యాన్ని చదవాలి కేవలం చదవడమే కాదు అందున జీవిత లోతులను అన్వేషించుకోవాలి. జీవన గమ్యాన్ని అవగాహనం చేసుకోవాలి, కొత్త పుంతలను పరిశీలించాలి.

పత్రికలు పెరగడంతో పాటు, పుస్తక ప్రచురణ సంస్థల సంఖ్య హెచ్చడంతోపాటు, ప్రభుత్వంకూడా పూనుకొని సాహిత్య ఎకాడమీలు ఏర్పరచింది. ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించడానికి బహుమతులు తదితర రూపాలలో కృషి సాగిస్తున్నది. సాహిత్య సంపదికీ విస్తృత ప్రాతిపదికలను ఏర్పరస్తున్నది. ఈ అవకాశాల నన్నిటినీ సరిగా సద్వినియోగ పరచుకొని, ఉత్తమ సాహిత్యంతో అవినాభావ సంబంధం కల్పించుకొనడం అవసరం.

పంటుః పాలముంజిలు

పాలముంజి రెండు రకములుగా చేసుకోవచ్చు, మొదటిరకం పని ఎక్కువ అయినా రుచిగా ఉంటాయి.

కావలసిన సామాను: ఒక తవ్వెడు బియ్యపు పిండి మెత్తనిది, తవ్వెడు పాలు, ఒక సోలెడు నెయిగవప్పు, పంపు బెల్లం, పాలెడు యాలక్కాయలు, ఢాల్డా అరవీశ.

పాలు గిన్నెలో పోసి ఎసర్లు పెట్టాలి. ఒక పాంగురానిచ్చి బియ్యపు పిండిని పోస్తు కలుపుతు ఉండాలి. ఉండ్రాళ్ళపిండి మాదిరి అయ్యేదాకా ఉడుకుతుంది. అప్పుడు ఈ పిండిని ఒక పళ్ళెములో పెట్టుకోవాలి. వార్చిన పప్పు, బెల్లముచేసి బూరెల పూర్ణము మాదిరి పూర్ణముతో కలపాలి. ఈ పూర్ణము నిమ్మకాయంత ఉండలు చేసి ఉంచుకోవాలి. పాలతో ఉడుకబెట్టిన పిండిని తడిచెయ్యి చేసుకుని, పిండినంతా కలపాలి. ఈ పిండిని రిప్పలుగా చేసి, అందులో ఒక పూర్ణము ఉండపెట్టి, చుట్టూ దొప్పతో మూసెయ్యాలి. (పూర్ణము ఉండాళ్ళ మాదిరి) ఈ మాదిరి అన్ని తయారుచేసి ఉంచుకోవాలి. బూర్లె మూకుడుతో డల్దాపోసి కాగాక ఈ ముంతలు వేసి వేయించాలి, దోరరంగు రాగానే తీసి పళ్ళెములో పెట్టుకోవాలి. వేడిమీద చాలా రుచిగా ఉంటాయి. చల్లారినా రుచిపోదు.

(రెండవ రకం)

కావలసిన సామాను: ఒక తవ్వెడు బియ్యం, ఒక కొబ్బరికాయ, ఒక తవ్వెడు పాలు, ఒక ఏబులం బెల్లం, ఎనిమిది యాలక్కాయలు.

పది గంటలకు చేస్తామనగా ఏడుగంటలకు బియ్యం నానపెయ్యాలి. నానిన బియ్యం కుక్కరులో కడగాలి. కొబ్బరికాయ సన్నగా కోరువాలి, బియ్యం కొబ్బరి కోరు కలిపి, నీరుపోస్తూ మెత్తగా రుబ్బాలి. రుబ్బిన పిండిని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. బెల్లం సన్నగా తరగాలి. యాలక్కాయలు పొడిం కొట్టుకు ఉంచుకోవాలి. దుగ్గనపిండి. పాలు కలిపి పొయ్యిమీదపెట్టి, ఉండ కట్టకుండా గరిటెలో కలుపుతూ ఉండాలి. బాగా దగ్గరగా ఉడికాక తరిగిన బెల్లము యాలుకపొడినీ కలియబెట్టాలి (ఉడికినపిండి ముట్టుకుంటే చేతికి అంటకోకూడదు). దగ్గరగా ఉడికాక కిందకి దింపి చిన్న నిమ్మకాయంత ఉండలు చేసుకుని చేతితో ఆకుమీద పత్తి (అప్పాలు మాదిరి) తడిగుడ్డమీద వెయ్యాలి. అరగంట తర్వాత గుడ్డమీదనుంచి తీసి పళ్ళెములో పెట్టుకోవాలి, ఇవి పిల్లలేనాళ్ళకు తినుటకు చాలా బాగున్నవి. ఎంతో రుచిగాను ఉంటాయి.

(పాలముంజి పెద్దగా మూత్రపు గుడ్డి పడేటట్లు గిరగిరా తిప్పుతూనే ఉండాలి.)

—పి. కేశవతాయారు.

ఆరోగ్య రక్షణ
బోదకాలు - జ్వరం

డాక్టర్
ఏ. సి. కామరాజు

మన దేశంలో ప్రబలంగా వుండి అనేకులను భయంకరంగా పీడించే జబ్బులలో ఇదొకటి. ఈ జబ్బు ఇదివరలో విజయనగరంవంటి కొన్ని పూర్వులోనే వుండేది కాని ఈ రోజులలో ప్రతి జిల్లాలో వున్నదనడానికి సందేహంలేదు. ఈ జబ్బు మలేరియా జ్వరంలాగే దోమలవల్ల ఒకరి నుంచి ఇంకొకరికి అంటుకొనడం జరుగుతున్నది. ఒక రోగి రక్తం పీల్చిన దోమలకాటు ద్వారా కంటికి కనబడనంత చిన్న పురుగులు ఇంకొకరి శరీరంలో ప్రవేశించడం, ఇవి శరీరంలో పెరిగి పెద్దవడం రక్తనాళాలలో శరీరంలో సంచారం జరవడం, ఇవి తిరిగి చిన్న పిల్లలను పెట్టడం ఈ పిల్లలు దోమల ద్వారా బయటికి పోవడం ఇంకొకరి శరీరంలో ప్రవేశించి పెద్దవవడం ఈ పురుగుల విచిత్ర జీవిత చరిత్ర. వీటి ఆహారం కొన్ని జంతువుల మానవుల రక్తం. ఈ జబ్బు జపానులో, చైనాలో, బర్మాలో, మలయాలో, భారతదేశంలో, ఫిలిప్పైను ద్వీపములలో ఎక్కువగా వున్నది. ఇది కుటుంబంలో ఒకరికి వస్తే సాధారణంగా అందరికీ అంటుకొనక తప్పదు. అయితే కొందరికి బోదకాళ్ళు మొదలైన గుణాలు కనపడవచ్చు. ఇతరులకి జబ్బు శరీరంలోవున్నా ఏగుణాలూ రాకనే పోవచ్చు. మన శరీరంలో మూడు రకాల రక్తనాళాలున్నాయి. గుండెనుంచి మంచి రక్తాన్ని సరఫరా చేసేవి "ఆర్టరీస్" ఒక రకం. ఇవి పెద్దవి, చిన్నవి అతి చిన్నవిగా విభజన పొంది అతి సన్నని దారాలు వంటి గొట్టాలుగా సన్నగిలి, శరీరంలో ప్రతి అణువుకి కంటికి కనబడనంత సన్నటివై మంచి ఆహారాన్ని ప్రాణవాయువుని అందజేస్తాయి ఈ ఆహారాన్ని ప్రాణవాయువుని శరీరంలోని ప్రతి అణువు పీల్చుకొనగా నిస్సారమైన రక్తము సల్లపడి మిగిలిపోతుంది. ఇట్టి సల్లబడి, నిస్సారమైన రక్తాన్ని రెండురకాల రక్తనాళాలు తిరిగి ప్రతి అణువు నుంచి సేకరించి మోసుకు పోయి గుండె కాయలో జేరుస్తాయి. వీటిలో ఒక రకమును "వెయిన్సు" "అంటాము ఇంకోరకమును" లింఫాటిక్సు అంటాము. ఈ లింఫాటిక్సు గుండె చేరే లోపల ఒకచోట "వెయిన్సు"లో కలుస్తాయి. మన 22 అడుగులలో జీర్ణమైన ఆహార రసములు చాలాభాగం ఈ లింఫాటిక్సులో కలుస్తాయి కూడా!

ఈ ఫైలేరియా పురుగులు పెద్దవి సుమారు ఒకటిన్నర అంగుళము పొడవైదారాలవలె వుండి రక్తనాళములలోనూ, లింఫాటిక్ నాళాలలోను తిరుగుతూ జీవనం గడుపుతాయి. కొన్ని గజ్జలలోను, వంకలలోనూ, మెడలోనూ శరీరమంతా అక్కడక్కడ వుండి క్రిములు రాకుండా అడ్డుపెట్టే లింఫాటిక్‌గ్లాండ్సు అనే గ్రంథులలో చిక్కుపడి అక్కడనే వుండిపోతాయి. అవి పురుగులు. చిన్నపురుగులను పెడతాయి. ఈ చిన్న పురుగులు కంటికి కనబడవు. రక్తనాళాలలో సంచరిస్తూవుంటాయి. పగలు చర్మం క్రిందికి రావు. లోలోపల అవయవములలోనే దాక్కుంటాయి. రాత్రి మాత్రము మనిషి నిద్ర పోయేటప్పుడు ఒయట చర్మంలోని చిన్న రక్తనాళాలలో విహరిస్తాయి, అందుచేత ఈ జబ్బు వున్నదీ లేనిది తెలుసుకోవాలంటే రాత్రి ఆ మనిషిని నిద్రపోనిచ్చి హఠాత్తుగా నడిరాత్రిలేపి ప్రేలు నూదితోగుచ్చి ఒక చుక్క రక్తముతీసి భూతద్దం క్రిందపెట్టి పరీక్షిస్తే ఈ పిల్ల పురుగులు భూతద్దంలో నురి పురుగులవలె మిలమిల లాడుతూ కనిపిస్తాయి. దాన్నిబట్టి ఇది ఫలానా జ్వరమని కనిపెడతాము: కొన్ని కేసులలో ఆ కేసు ఫైలేరియా కేసు అయినా ఈ పురుగులు కనపడక పోవచ్చు. అందుచేత కనబడితే ఫైలేరియా అని స్పష్టంగా చెప్పగలము గాని, అవి కనపడకపోతే ఇది ఫైలేరియా కాదని నిర్ధారణ చేయలేము: ఇంకొక చిత్రం ఈ ఆడపురుగులు మానవులలాగే గర్భస్రావాలకు లోనై ఒక్కొక్కప్పుడు చిన్న పురుగులకు బదులు చితకని గ్రుడ్లనే విడిచిపెడతాయి. చిన్నపురుగులకంటె ఇవి పెద్దవయినందున ఇవి సన్నని రక్తనాళాలలో గాని లింఫాటిక్ నాళాలలోగాని చూరలేకకొన్ని నాళాలను అడ్డుకుంటాయి. పెద్ద పురుగులు లింఫాటిక్ గ్రంథులలోను చిన్న పురుగు గ్రుడ్లు లింఫాటిక్ నాళాలలోనూ చిక్కిపోయి లింఫాటిక్ ప్రవాహం అడ్డిపోవడంవల్ల ఆయా భాగాలలో వాపులు రావడం ప్రారంభమవుతుంది. ఇలా కాళ్ళు వాచి బోదకాళ్ళవడం. చేతులువాచి బోదచేతులవడం స్త్రీలలో స్తనాలువాచి బోదస్తనాలవడం. గజ్జలలో అడ్డుకుంటే పురుషులలో వరిబీజాలు ఆ భాగాలలో ఏనుగు చర్మంలాంటి చర్మవాపులు. స్త్రీలలో దుర్మార్గస్థానాలలో చర్మం ఏనుగు చర్మంలా లావెక్కడం ఇలాటి విశృతి వాపులూ రూపాలూ జబ్బులూ రావడానికి కారణమవుతుంది ఈ చర్మం వాపుగానే అప్పుడప్పుడు సాధారణక్రిములు అవాగంలో ప్రవేశించి ఆ చర్మం వాచడం, ఎరుపెక్కి సలపడం కురుపులై చీముకారడం, దురి కురుపుతో జ్వరం రావడం జరుగుతుంది. దీనిని ఫైలేరియా జ్వరమంటాము ఈ బాధలను ఫైలేరియా వాపులు ఏనుగు కాళ్ళు బోదచేతులు అంటాము.

(సశేషం)



మూలలకు డిజైను
—బట్టు హరిబాబు, రేపల్లె



"అంచులకు డిజైన్"
—జి. రామ సూర్యధాస్కరం, ఇందుపల్లి

ఎవరు ఆదర్శనారి?

సాంఘిక సేవలో, రాజకీయ రంగంలో, సాహిత్య రంగంలో అనేక విధాల తమ ప్రతిభా విశేషాలను ప్రదర్శించి, పేర ప్రఖ్యాతులను గాంచిన మహిళామణులు ఎందరో వున్నారు. వారిలో శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఒకరు. సాంఘిక సేవకు జీవితాన్ని అంకితంచేసిన శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఈనాటి మహిళా లోకానికి ఆదర్శనారి అంటే అతిశయోక్తి కాదు. తెలుగు వారింటపుట్టి, మహారాష్ట్రుల యింట మెట్టిన ఆంధ్ర వనితారత్న మామె. విశ్రాంతి ఎరుగని వనిత, స్త్రీ జనాభ్యుదయానికి సంబంధించిన యేదో ఒక ప్రణాళిక యెప్పుడు ఆమె మెదడులో మెదులుతూనే వుంటుంది. మొక్కవోని ఉత్సాహము. ఎరలేని పట్టుదల ఆమె సొత్తులు. పట్టినదెల్ల బంగారమన్న రీతిగా, చేపట్టిన కార్యక్రమాలన్నిటిని, దిగ్విజయంగా నెరవేర్చి, "ఆంధ్రులు ఆరంభ శూరులన్న" మాటనత్యమని రుజువు చేసింది.

గాంధీజీ పిలుపునిచ్చి వేలాది పురుషులతో పాటు, స్త్రీలు కూడ ముందు కురికినారు. వారిలో దుర్గాబాయి దేశముఖ్ ప్రముఖురాలు, తాను స్వయంగా సత్యాగ్రహోద్యమాన పాల్గొనడమేగాక అనేకమంది స్త్రీలను ప్రోత్సాహపరిచి వారిలో చైతన్యం కలిగించింది. శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఇల్లిల్లూ తిరిగి గాంధీజీ సందేశము నందజేయుటయేగాక ప్రతి దినమూ ఒక మోపెడు విదేశీ వస్త్రములను ప్రోగుజేసి దహనము జేసెడివారట.

ఒకనాడు బహిరంగ సభలో నామెకు "హూటాఇష"రాదని ఎవరో పరిహసించిరట దానితో నామెకు తల తిరిగినట్లయినది, పట్టుదల హెచ్చినది. 20 సం॥ప్రాయము వచ్చిన తరువాత ఎ. బి. సి. డి లు ప్రారంభించి అకుంఠిత దీక్షతో విద్య నభ్యసించి లా తదివి పట్టభద్రురాలైనది. న్యాయవాదినిగా ప్రాక్టీసు చేస్తున్నప్పటికి ఆమెకు సాంఘిక సేవాసక్తి మెండు. దానికి తగినట్టు ఆంధ్ర మహిళాసభ కార్యధర్యము వహించే అవకాశం కలిగింది నాటినుంచి నేటి వరకు. దానిని శాఖోపశాఖలుగ విస్తరింపజేసి, ఎందరినో సుశిక్షితులను చేసింది.

1948 లో ఆమె సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలుగా నియమించబడింది. అప్పటి నుంచి మహిళల సముద్ధరణకు ఆమె చేసిన కృషి అపారం

ఆమెలోని సౌజన్యం, నిరాడంబరత ఎవరినైన ముగ్ధులను చేస్తాయి.

మహిళాభ్యుదయమే ఆమె జీవిత ధ్యేయం. సాంఘిక సేవలో తలపండిన దుర్గాబాయిగారివంటి ఆదర్శ నారీమణులింకను తెలుగుతల్లికి వరపుత్రికలుగా నుద్భవించగలరని ఆశిద్దాము.

—కుమారి జి. పద్మావతి.

సావిత్రి

ఆదర్శనారి అనగానే సీత, సావిత్రి, అనసూయ, చంద్రమతి, ద్రౌపది, గాంధారి, దమయంతి, సులోచన, మీరాబాయి, సక్కుబాయి, వంటివారు గుర్తుకు వస్తారు. వారిలో ఆదర్శనారి అయిన సావిత్రి వివాహానికి ముందర సత్యవంతుని భర్తతో సంపూర్ణ నిగ్రహమలవరచుకొని బ్రహ్మచారిణిగ నుండినదీరమణి. ఇది ఒక ఆత్మ పరిశోధన అని చెప్పక తప్పదు. ఇంతేకాక అనేక రకములైనఉద్యమాలలో మహాత్మునికి కుడిభుజమువలె సహకరించిన నారీరత్నము. మహిళలకు అలంకారములైన ఆభరణాదులను ఈ ఉద్యమాలకై ఏర్పచేసినది.

ప్రజలు ఉత్సాహముతో తన కిచ్చు కానుకలను ప్రజాసేవకై అర్పించెడిది. దేశసేవాపరుడై నిరంతర కార్యదీక్షాపరుడైన భర్త సౌమనస్యము చెడకుండా చిత్తశాంతి కలిగి వుండునట్లు కంటికి రెప్పవలె ఉపచారములనలిపి భర్త త్యాగనిరతికి పెన్నిధి తెచ్చిన పనితామణి. అహోరాత్రములు భర్తను అంటిపెట్టుకుని అనేక కష్టనష్టములకు గురిఅయిన ఆదర్శ మహిళ.

ఇంట్లో డబ్బులేకపోయినా సర్వకాలములలోను అతిథి అభ్యాగతుల ఆదరించి సత్కరించిన నేర్పరి. ముఖ్య విషయమేమంటే చిన్నతనము నుంచి ఆచారపరులైన తమ మత భేదమన్నది లేక ముస్లిం, క్రైస్తవ మున్నగు జాతుల వారిని సమానంగా నాదరించేది ఇంతేకాక అస్పృశ్యతా నివారణకు కంకణము కట్టుకొన్న మహాత్ముని ఉద్యమాలను తోడ్పడేది.

సత్యాన్వేషణకై హరిజనోద్ధరణవలె సత్యాగ్రహ సమరములలో సహకరించి విజయము చేకూర్చిన దీమె.

మద్యనిషేధం, హరిజనసేవ, జాతీ ఉద్యమము, మొదలైన మహత్తర విద్యాపరకార్యక్రమాలను ప్రచారం కావించి స్త్రీ జాతిలో ఈ కార్యక్రమాలను వ్యాపింపచేసి, స్వాతంత్ర్య సమరంలో స్త్రీలు తరిలకుగా పాల్గొనుటలో ఈమె చేసిన కృషి అపారం. ఈమె నిరాడంబర జీవితము అసామాన్యమైనది.

—ఎ. వకుళాదేవి.



రేడియో కవరుకు డిజైన్
—ఎ. వంశీనాథ్, ఇబ్రహింపట్నం

కస్తూరిబాయి

ఆదర్శనారి శ్రీమతి కస్తూర్బాగాంధి. ఆమెకు బాల్యమందే గాంధీజీతో పరిణయమైనది. మొదట ఈమె అంత విద్యావతి కాకపోయినా వివేకవంతురాలగుటచే శనైః క్రమముగా కొంత చదువు నేర్చుకొన్నది. ఈమె ధీరత్వము, దైవభక్తి, ధర్మశీలత, పాతివ్రత్యముగల యువతీమణి ఈమె ఎన్నడు భర్త నెడబాయక ఆయనతో పాటు ఆశ్రమ పరిశోధన, సత్యాగ్రహము మొదలయిన కార్యములలో సహకరించి, సహధర్మచారిణి అనిపించుకొన్నది. 40 ఏళ్ళ లోపుగనే బ్రహ్మచర్య మవలంబించిన ఆదర్శనారి శ్రీమతి కస్తూర్బాగాంధి. ఆమెకు బాల్యమందే గాంధీజీతో పరిణయమైనది. మొదట ఈమె అంత విద్యావతి కాకపోయినా వివేకవంతురాలగుటచే శనైః క్రమముగా కొంత చదువు నేర్చుకొన్నది. ఈమె ధీరత్వము, దైవభక్తి, ధర్మశీలత, పాతివ్రత్యముగల యువతీమణి ఈమె ఎన్నడు భర్త నెడబాయక ఆయనతో పాటు ఆశ్రమ పరిశోధన, సత్యాగ్రహము మొదలయిన కార్యములలో సహకరించి, సహధర్మచారిణి అనిపించుకొన్నది. 40 ఏళ్ళ లోపుగనే బ్రహ్మచర్య మవలంబించిన

నాటక రంగానికి 40 ఏళ్ళుగా శ్రీ స్థానంవారి సేవ

హైదరాబాద్‌లో జరిగిన షష్టిపూర్తి సభలో చంద్రారెడ్డి, రామకృష్ణారావు గార్ల ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 23— శ్రీ స్థానం నరసింహారావు గొప్ప నటులలో ఒకరని, నాటక రంగం అభివృద్ధికి 40 యేళ్లు ఎనలేని కృషిచేశారని, ఆయన నటనా కౌశల్యాన్ని మన రాష్ట్రమే గాకుండా అన్ని రాష్ట్రాలవారు గుర్తించారని నేడిక్కడి "రవీంద్ర భారతిలో" జరిగిన ఆయన షష్టిపూర్తిమహోత్సవ సభలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ప్రశంసించారు.

"రవీంద్ర భారతి" లో శ్రీ స్థానం నరసింహంపుషష్టిపూర్తి ఉత్సవం మహావైభవోపేతంగా జరిగింది. ఉత్సవానికి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ బూర్గుల రామకృష్ణారావు సభను ప్రారంభించారు. శ్రీ స్థానం వారి నటనా కౌశల్యాన్ని గురించి పెక్కుమంది ఉపన్యసించారు.

శ్రీ పి. చంద్రారెడ్డి తన ఉపన్యాసంలో ఇలా పేర్కొన్నారు.

"శ్రీ స్థానంవారు దేశం మొత్తంమీద రెండువేల నాటక ప్రదర్శనలు ఇచ్చారు. అన్ని రాష్ట్రాలు పర్యటించి సత్య భామ, శ్రీకృష్ణుడు, రోషనారా, మధురవాణి పాత్రలను అత్యద్భుతంగా ప్రదర్శించారు.

"సత్యభామ పాత్రను ఇంత గొప్పగా మరెవ్వరూ నటించలేదు. శ్రీ స్థానం నటించాకనే భగవంతుడు ఒకప్పుడు సత్యభామ పాత్రనూ సృష్టించాడా అని ఆశ్చర్యం కలుగుతుంది. ఆయన నిస్సందేహంగా గొప్ప నటుడు, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ కూడా శ్రీ స్థానం నటనా కౌశల్యాన్ని కొనియాడారు.

"భారత ప్రభుత్వం ప్రదానం చేసిన పద్మశ్రీ, పద్మభూషణులలో ముందుగా శ్రీస్థానం పాత్రికే లభించడం ఆయన ప్రతిభకు నిదర్శనం.

"ఆయన నాటకాలు రెండు రకాలుగా వుంటున్నవి. వాటిలో ఒకటి పద్యాలతో నిండివుంటే మరొకటి వచనమయంలోనే వుంటున్నది. పద్యాలను సమన్వయ పరచడం అవసరమైనచోటనే పద్యాలు, వచనం కూడా వుపయోగించారు. తర్క - మీమాంసల — తర్కశాస్త్రాల పరిజ్ఞానోపన్యాసం

"ప్రేక్షకులను, కళారాధకులను, నిర్వాహకులను ఉపయోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత పొందివుండలేదని, ఇప్పటికీ జరుగుతుంటే నన్మాన సభలు జరుగుతున్నవి. డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

నాటక కళలో శ్రీ స్థానం ఆధ్యాత్మిక దృక్పథంతో కళను ఆరాధించారని ఆయన ప్రశంసించారు.

వయస్సు హెచ్చిన కొలది నటకులలో కొంత కనిపించుతుందని, కాని శ్రీ స్థానం వారిలో అది కానరాదని ఆయన అన్నారు.

నగరంలో శ్రీ స్థానం వారి పేర స్థాపించబడ్డ కళా కేంద్రం ఏర్పాట్లు సభలకు కావలసిన ప్రజానీకం, కళాభిమానులు, ప్రభుత్వం తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు ప్రసంగం

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు ప్రసంగిస్తూ శ్రీ స్థానం నరసింహారావు తన జీవితాన్ని నాటక రంగానికి అంకితం చేశారని అన్నారు.

భ్రమర కీటక న్యాయంగా శ్రీ స్థానం నరసింహారావు వచ్చే జన్మలో స్త్రీగా జన్మిస్తారనే భావం కలుగుతున్నదని ఆయన చమత్కరించారు.

నాటక రంగంలో ఆయనకు సుస్థిర స్థానం ఏర్పడిందని శ్రీ రామకృష్ణరాజు పేర్కొన్నారు.

శ్రీ గిడుగు సీతాపతి మాట్లాడుతూ శ్రీ స్థానం శ్రీ పాత్ర నటిస్తుంటే స్త్రీలే సిగ్గుపడతారని అన్నారు. నాటక రంగంలో శ్రీ బళ్ళారి రాఘవ, శ్రీ స్థానం నరసింహారావుగార్లకు శాశ్వత కీర్తి లభించనదని ఆయన చెప్పారు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని చూల్లూడుతూ, శ్రీ స్థానంవారు చిత్రాంగి వేషాన్ని ధరించినప్పుడు మన ప్రబంధాలలో వర్ణించిన హంసగమనం ఇలాగే వుంటుందేమో అని అనిపించేదని అన్నారు. విభిన్నమైన శ్రీ పాత్రలను ధరించినవారు అరుదు అని. అటువంటి పాత్రలను అద్భుతంగా నటించిన ఖ్యాతి శ్రీ స్థానంవారికే దక్కిందని ఆయన అన్నారు.

శ్రీ తాపీ ధర్మారావుగారు ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ తర్వాత ఎవరు అన్న ప్రశ్న ఉత్పన్నమైనట్లే శ్రీ స్థానం తర్వాత శ్రీ పాత్ర నటించగల సమర్థులు ఎవరన్న ప్రశ్న వున్నదని, ఆ స్థానాన్ని మరెవ్వరూ భర్తీ చేయలేరని అన్నారు.

శ్రీయుతులు స్థానం నరసింహారావు, బళ్ళారి రాఘవలు "అవతార పురుషులు" అని శ్రీ పాటిబండ్ల మాధవశర్మ కొనియాడారు.

మహారాష్ట్ర మంత్రి తరఫున శ్రీమతి ఫాటక్ మాట్లాడారు.

సావనీర్ ఆవిష్కరణ

శ్రీ స్థానం నరసింహారావు షష్టిపూర్తి మహోత్సవ సందర్భంలో ప్రచురించిన 'సావనీర్'ను హైదరాబాద్ మేయర్ శ్రీమతి కమలాదేవి ఆవిష్కరించారు.

కృతి సమర్పణ

ఈ సందర్భంలో శ్రీ మల్లాది వెంకట కృష్ణశర్మ రచించిన "వసంతసేన" అనే గ్రంథాన్ని, బొమ్మబూరి సత్యనారాయణ రచించిన "కళోపాసి" అనే గ్రంథాన్ని శ్రీ స్థానం వారికి అంకిత మిచ్చారు.

కళా, సాంస్కృతిక, వైజ్ఞానిక, మహిళా సంఘాలు దాదాపు నూరు శ్రీ స్థానం నరసింహారావుకు సన్మాన పత్రాలు సమర్పించాయి.

శ్రీ బాలాంత్రపు వెంకటరావు గారు శ్రీ స్థానం నరసింహారావును ప్రశంసిస్తూ రచించిన పద్యాలను ఆయన కుమారుడు శ్రీ రజనీకాంతరావు చదివారు.

శ్రీమతి శారదా శ్రీనివాసన్ కూడా కొన్ని పద్యాలు చదివారు.

శ్రీ స్థానం వారి సమాధానం

తనకు జరిగిన అఖండ సన్మానానికి శ్రీ స్థానం సమాధానమిస్తూ ప్రజలు నేడు తన పట్ల చూపిన అభిమానానికి జన్మ తరించిందన్నారు

"స్థానం" వారికి వచ్చిన కీర్తి ప్రతి నటునికి రావాలనికోరుకున్నట్టు ఆయన తెలిపారు.

నేడు తనకు జరిగిన ఘనమైన సన్మానానికి ఆనంద పారవశ్యంతో కంఠం గద్గదమైనదని, అయినా, తనను మాటికి మాటికి పొగడుచునిగానే భావించాలని ఆయన అన్నారు.

జీవితంలోని ప్రతి మెట్టులో తనకు అనేక విధాల సహాయం చేసిన మిత్రులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

నాటకరంగంలో ఇప్పటికీ తాను విద్యార్థిగానే కృషి చేస్తున్నానని ఆయన అన్నారు.

తనలోకూడా కొన్ని లోపాలు వున్నవని, కాకపోతే కొంత ఏకాగ్రతతో కళారంగంలో కృషిచేసి వుండవచ్చునని. దానికే ఇంత ప్రశంస వస్తుందని అనుకోలేదని. ఆ గొప్ప తనం కళదేనని శ్రీ స్థానం అన్నారు.

"సర్వేజనా స్సుఖినోభవంతు" అన్నదే తన లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రజలు నాటకాలలో వేషాలు వేస్తే చెడిపోతారనే అభిప్రాయ మొకటి వున్నదని. అది పొరపాటని, చెడిపోవడానికి మార్గాలు చాలా వున్నవని ఆయన పేర్కొన్నారు.

అదిలో కేవలం సరదాకోసమై నాటకాలు వేసినా, ఇప్పటది ఆధ్యాత్మిక సాధనగా తనకు పరిణమించినదని ఆయన అన్నారు.

తాను తిరిగి నాటకాలు వేస్తే బాగుంటుందని అన్నారని, యువకళాకారులకు తన అనుభవాలను వినియోగించాలని వున్నదని, వారికి సరైనమార్గం చూపాలని తన ఆశయమని ఆయన వాక్రుచ్చారు.

తిరిగి నాటకం వేస్తే 20 ఏళ్ళ వాడివలె వుండగలనన్న నమ్మకం తనకు కలదని ఆయన అన్నారు.

రాజధాని నగరంలో యువ కళాకారులకు రిహార్సల్సు, వేసుకొనడానికి ఒక హాలు నిర్మించాలని సన్మాన సంఘం తలపెట్టిందని, ఈ సందర్భంలో ధనసేకరణకు నాటకాలు చేయడానికి తాను సిద్ధమేనని ఆయన అన్నారు.

వచ్చే జన్మలో తాను స్త్రీగా జన్మించవచ్చునని శ్రీ రామకృష్ణంరాజు అన్నారని, కాని, వచ్చే జన్మలోకూడ పురుషుడుగానే జన్మించాలని కోరుకుంటున్నానని, స్త్రీకి స్వేచ్ఛవుండదనీ, వచ్చే జన్మలోకూడా శ్రీ వేషాలు ధరించి, శ్రీ పురుష ప్రేక్షకులను ఆనందింపచేయడమే తన అభిలాష అని ఆయన చెప్పారు.

అంతకుముందు సన్మాన సంఘం అధ్యక్షులు శ్రీ జి. చంద్రశేఖరం స్వాగతం పలుకుతూ హైదరాబాద్‌లో యువ కళాకారులు రిహార్సల్సు వేసుకొనడానికి శ్రీ స్థానం పేరట ఒక హాలును నిర్మించాలని కోరుకున్నామని అన్నారు.

సభకు పూర్వం శ్రీ స్థానం వారిని నగర వీధులలో గజారోహణం చేయించి, సభస్థలికి తీసుకువచ్చారు.

సందేశాలు

ఈ మహోత్సవం జయప్రదం కావాలని కోరుతూ రాష్ట్రపతి రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, డాక్టర్ పి. వి. రాజమన్నార్, శ్రీ హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ శ్రీ గుర్జి వీరన్న, శ్రీ శాంతి రామమూర్తి ప్రభృతులు సందేశాలు పంపారు.

తెనాలి వాస్తవ్యులు శ్రీ చింతా రాఘవాచారి శ్రీస్థానం వారికి ఒక రచిత ప్రతిమను బహూకరించారు.

కేంద్ర సంస్కృతభాషా సంస్థ పునర్నిర్మాణం

శ్రీ ఎం. పతంజలి శాస్త్రి అధ్యక్షులుగా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— కేంద్ర సంస్కృతభాషా సంస్థను కేంద్ర ప్రభుత్వం పునర్నిర్మించింది. ఈ సంస్థ 1962 సెప్టెంబర్ 16 వ తేదీనుంచి మూడు సంవత్సరాల పాటు అధికారంలో వుంటుంది.

ఈ సంస్థకు సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. పతంజలిశాస్త్రి అధ్యక్షులుగా వుంటారు.

సభ్యులపేర్లు: ప్రొఫెసర్ విశ్వబంధు, ఎస్. ఎన్. ఎం. త్రిపాఠి, డాక్టర్ ఉమేశ్ మిశ్రా, శ్రీ కామేశ్వరసింగ్ దర్భంగా, డాక్టర్ సిద్ధేశ్వర్ భట్టాచార్య, డాక్టర్ వి. రాఘవన్, శ్రీ కె. సచ్చిదానందం, కేంద్ర విద్యాశాఖ ప్రతినిధిగా శ్రీ పి. నాయక్ వుంటారు.

ఈ సంస్థకు కార్యదర్శిగా డాక్టర్ కె. శర్మ వ్యవహరిస్తారు.

టెలిఫోన్ ఆపరేటర్ల శిక్షణ

వచ్చే నవంబర్ 1 నుంచి విజయవాడలో కేంద్రం

విజయవాడ, సెప్టెంబర్ 23— వచ్చే నవంబర్ 1వ తేదీనుంచి ఇక్కడ టెలిఫోన్ ఆపరేటర్ల శిక్షణాకేంద్రం నెలకొల్పబడుతుంది.

ప్రస్తుతం ఇలాంటి కేంద్రం హైదరాబాద్‌లో వున్నది.

జట్టుకు 50 మంది చొప్పున ఈ శిక్షణ రెండేసి మాసాలు వుంటుంది.



కేంద్ర ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ ఈ నెల 21 వ తేదీన హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం వారి పంచవర్ష ప్రణాళిక ప్రాంతీయ ప్రచార కార్యాలయాన్ని సందర్శించినప్పటి దృశ్యం

నైజీరియా ప్రధానితో శ్రీ నెహ్రూ చర్చలు

లాగోస్ విమానాశ్రయంలో ఘనస్వాగతం

లాగోస్, సెప్టెంబర్ 23— నైజీరియా ప్రధాని సర్ అబూబాకర్ తఫేవా బలేవాతో ప్రధాని నెహ్రూ నేడిక్కడ అరగంటసేపు చర్చలు జరుపారు.

ప్రధాని నెహ్రూ ఇక్కడ మూడురోజుల పాటు వుంటారు.

ఆయన పారిస్‌నుంచి ఇక్కడికి రాగానే విమానాశ్రయంనుంచి గవర్నర్- జనరల్ డాక్టర్ అజికివె భవనానికి వెళ్ళారు.

నైజీరియాకు ఇండియా సాంకేతిక సహాయం చేసే విషయం గురించి, నైజీరియాలో వైమానికదళం ఏర్పాటును గురించి ప్రధాను లిద్దరు చర్చించినట్టు తెలుస్తున్నది.

[మిగతా 7 వ కాలంలో]

"జాతి సమైక్య సాధనకు యువకులే అర్హులు"

అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రిజ్ మోహన్ ఉద్ఘాటన

తిరుపతి, సెప్టెంబర్ 23— ప్రాంతీయ, వర్గ తత్వాలకు ఎప్పుడూ అతీతంగా వుంటూ వచ్చిన యువజనులు మాత్రమే జాతీయ సమైక్యాన్ని సాధించగల సమర్థులని నేడిక్కడ ప్రారంభమైన అయిదవ అఖిలభారత యువజన కాంగ్రెసు మహాసభ అధ్యక్షోపన్యాసంలో శ్రీ బ్రిజ్ మోహన్ ఉద్ఘాటించారు.

గతంలో ఇండియా తన స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకొనడానికి కారణం దురాక్రమణదారుల సైన్య బలంకాదని. భారతీయులలో వున్న అంతరంగిక చీలికలే ఇండియా ఓటమికి కారణమని ఆయన అన్నారు.

యువకులు ప్రాంతీయ తత్వాలను ఎదిరించాలని ఆయన ఉద్బోధించారు.

భారతదేశ ప్రాచీన నాగరికతను, చరిత్రకు సంబంధించిన గ్రంథాలను ప్రాథమిక విద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా ఎన్నిక చేయవలెనని ఆయన కోరారు.

ప్రాచీన భారతదేశం మహత్తర చరిత్రను అధ్యయనం చేయడంద్వారా విద్యార్థులు ఉత్తేజితులయి భావసమైక్యం ఏర్పడగలదని ఆయన అన్నారు.

యువకులకోసం పాఠశాలల అధికారులు కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతమైన కార్యకలాపాలను నిర్వహించవలెనని ఆయన సూచించారు.

ఈ సందర్భంలో యువజన క్లబ్‌లు, హాస్టల్స్ స్థాపించడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులు దైనందిన రాజకీయాలకు దూరంగా వుండవలెనని ఆయన అన్నారు. అయితే విద్యార్థులు రాజకీయ పరిణామాలను మాత్రం గమనించడం అవసరమనికూడా ఆయన చెప్పారు.

విద్యార్థులలో నిస్పృహ, నిరుత్సాహం ఏర్పడడంవల్ల క్రమశిక్షణా రాహిత్యం ఏర్పడినదని ఆయన చెప్పారు. విద్యార్థులకు అపారమైన అవకాశాలు కలుగజేయాలని, వారిని ఉత్తేజ పరిచే విధంగా సాంకేతిక శిక్షణ గరపాలని ఆయన అన్నారు.

అణ్వస్త్ర పరీక్షలపట్ల నిరసన

అగ్రరాజ్యాలు జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షలపట్ల ఆయన తన తీవ్ర నిరసన తెలియజేశారు. ప్రపంచానికి ప్రమాదకారిగా పరిణమిస్తున్న అణ్వస్త్ర పోటీకి వ్యతిరేకంగా భారత యువకులు ఆందోళన చేశారని శ్రీ బ్రిజ్ మోహన్ చెప్పారు.

మారణాయుధాల నిర్మాణంకోసం వినియోగిస్తున్న డబ్బును ఔద్యోగిక నిర్మాణాలకు వినియోగించాలని ఆయన కోరారు.

ఆఫ్రికాలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు శ్రీ బ్రిజ్ మోహన్ తన అభినందనలు తెలియజేశారు.

అఖిల భారత యువజన కాంగ్రెసును- ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసును బలీయం చేయవలెనన్న లక్ష్యంతో ఈ మహాసభను తిరుపతిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జె. రాధాకృష్ణారెడ్డి తన స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు.

దేశంలో యువకులు పరస్పరం అభిప్రాయాలు తెలుసుకొనడానికి, పరస్పరం అవగాహన చేసుకొనడానికి ఇటువంటి సమావేశం అవసరమని ఆయన అన్నారు.

ప్రపంచం మనుగడకే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడిన ఈ తరుణంలో ఈ మహాసభకు ప్రాముఖ్యం వున్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంలో యువజనులపై ప్రత్యేకమైన బాధ్యతలు వున్నవని. ప్రతి సమస్యను ఉద్దేశంగా పరిశీలించి తగిన నిర్ణయాలు చేయవలెనని శ్రీ రాధాకృష్ణారెడ్డి ఉద్ఘాటించారు.

ఘనాలో ఆత్యయిక పరిస్థితి

ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా ప్రకటన

అక్రా, సెప్టెంబర్ 23— దౌర్జన్య చర్యలకు, అమానుష చర్యలకు స్వస్తి చెప్పడానికి ఘనాలో ఆత్యయిక పరిస్థితి ఏర్పడినట్టు ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా నిన్న రాత్రి ప్రకటించారు.

ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా ఉద్రేకంగా రేడియోలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"మీలో ప్రతి ఒక్కడు దౌర్జన్య చర్యలను అరికట్టడంలో పోలీసులకు తోడ్పడండి"

దౌర్జన్యవాదుల బాంబు ప్రేలుళ్ళవల్ల ముగ్గురు మరణించారని. అందువల్ల అక్రాలో నిన్న రాత్రి కర్ఫ్యూ విధించడం జరిగిందని ఎన్‌క్రుమా వెల్లడించారు.

దౌర్జన్య వాదుల చర్యలలో 15 మంది మరణించారని, 265 మంది గాయపడినారని డాక్టర్ ఎన్‌క్రుమా వెల్లడించారు.

'కవితకు మానవత మూలమని ప్రబోధించిన మహనీయుడు'

సప్తతివర్ష సంపూర్తి మహోత్సవంలో శివశంకరులకు ప్రముఖుల జోహార్లు

విజయవాడ, సెప్టెంబర్ 23— తెలుగు సాహితీరంగంలో స్తబ్ధత ఏర్పడినప్పుడు స్వామి శివశంకరులు పూనుకొని, సాహితీ సమితిని స్థాపించి దేశంలో నవ చైతన్యాన్ని పూరించారని నేడిక్కడ జరిగిన ఆయన సప్తతి వర్ష పూర్తి మహోత్సవ సభలో ప్రముఖులు ప్రశంసించారు.

రామమోహన గ్రంథాలయంలో జరిగిన ఈ సభకు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు

శ్రీ మాజేటి రామమోహనరావు స్వాగతం చెప్పారు

సరస్వతీ సామ్రాజ్యం నాల్గవ జ్ఞాన యజ్ఞం సందర్భంలో జరిగిన శివశంకరుల జన్మదినోత్సవ సభను ప్రసిద్ధ హాస్య రచయిత శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి ప్రారంభించారు

ఈ సభకు పెక్కుమంది కవులు, రచయితలు [illegible]

శ్రీ మొక్కపాటివారు సహజమైన తమ హాస్యధోరణిలో ఆడుగడుగునా శ్రోతలను నవ్విస్తూ ఇలా ప్రసంగించారు

"శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు రాకపోవడంవల్ల ఈ సభను నేను ప్రారంభించవలసి వచ్చింది అదేమిటోగాని, ఎవరైనా రాకపోతే నన్ను ఉపన్యసించ మనడం మామూలైపోయింది నాకు ఎక్కువగా జరిగేవి ఇలాంటి సన్మానాలే (నవ్వులు) ఒక్క పెళ్ళిలో మాత్రం ఇలా జరగడం లేదు (నవ్వులు)

"ఆ మధ్య ఢిల్లీలో సాహిత్యసభ జరిగింది నార్ల వారిని, కోలవెన్ను రామకోటేశ్వరరావు గారిని రమ్మంటే వారు కారణాంతరాలవల్ల వెళ్ళలేకపోయారు నన్ను రమ్మన్నారు.

"శివ శంకరులకు 70 యేళ్ళు నిండినందుకే నమ్మడానికి వీలులేదు ఆయనలోని నిత్య నూతనోత్సాహమే ఇందుకు కారణం

'ఆయన పెక్కుమంది కవులు, రచయితలను సృష్టించారు. ముఖ్యంగా ఆయన స్థాపించిన సాహితీ సమితి, నవ్యసాహిత్య పరిషత్తు తెలుగు సాహితికి ఎనలేని సేవ చేశాయి

"నీవిత్తిన్ ఎవ్వరిక్కొణంనుంచిమాడాలో ఆయన బోధించారు. ఆయన కేవలం రచయిత మాత్రమేకాదు - జాత్యభిమానుడుకూడా.

"శివశంకరుల సాహితీ పరిపాకం అసమానం తన ప్రతిభకు అనుగుణమైన మౌలికాలంకరణలు చేయవలసిందిగా ఆయనను కోరుతున్నాను.

"ఆయన రచించిన నీలకంఠం కథలు ప్రజాభిమానాన్ని విశేషంగా బాంధాయి నీలకంఠంలో కలగవలసిన పరిణామాన్ని కూడా ఆయన వ్రాసివుంటే బాగుండేది

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షులు శ్రీ వెంకటరమణయ్య ప్రసంగిస్తూ ఇలా అన్నారు

"శివశంకరులవారు కృష్ణలీలాతరంగణి కర్త నారాయణభట్టులవారి వంశీయులు. తల్లి పరుల వంశ లోని పెద్దల తపస్సు ఫలించి శివశంకరులు ప్రభవించారు"

పత్రికా దర్శనంలో కూడా శ్రీ శివశంకరులు సిద్ధహస్తులని, ఆయన ప్రతిభ సాహితి, సమి మొదలైన పత్రికలను నడిపారని శ్రీ వెంకటరమణయ్య పేర్కొన్నారు.

శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్యులు ఉపన్యసిస్తూ ఆకలికవిత్వం, స్వర్గ సౌఖ్యాలు వర్ణించే కవిత్వాలకు శ్రీ శివశంకరులది మధ్యే మార్గమని, ఆయన మానవధర్మోపదేశకులని అన్నారు

"శివేతి రక్షతి" అనే మహత్తర్క స్వామి రచనలకు మూలమని ఆయన పేర్కొన్నారు.

శ్రీయుతులు మల్లాది సంధ్యాశేఖరరావు, వింజమూరి శివరామారావులు ప్రసంగించిన అనంతరం శ్రీజక్కులమడక మాధవరామశర్మ ఉపన్యసిస్తూ ప్రతిమానవుని దైనందినజీవితంలోని సుఖదుఃఖాలను చిత్రించడానికి కవులు కృషి చేస్తారని, ఉత్తమ మానవుని సృష్టించడమే కవిత పరమలక్ష్యమని అన్నారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శివశంకరులవారు సాహితీ రంగంలోని విభిన్న శాఖలను తరిచి, తరించిన మహనీయుడని జోహార్లు అర్పించారు.

శ్రీయుతులు హీరాలాల్‌రాయ్, పతంజలి, పంగల పార్థసారథి తమ రచనలను శివశంకరులకు జహూకరించారు.

సభారంభంలో శివశంకరులకు శ్రీ వేదాంత కవి పుష్పాంజలి సమర్పణ చేశారు.

శ్రీ యద్దనపూడి రామబ్రహ్మం అభివందనాలతో సభ ముగిసింది.

1965 తరువాత సహభాషగా ఇంగ్లీషు

పార్లమెంటు వచ్చే సమావేశంలో బిల్లును ప్రవేశపెడుతున్నట్టు హోం మంత్రి వెల్లడి

తిరుపతిలో అఖిల భారత యువజన కాంగ్రెస్ మహాసభకు శ్రీ లాల్ బహదూర్ చే ప్రారంభోత్సవం

తిరుపతి, సెప్టెంబర్ 23— 1965 తరువాతకూడా దేశంలో ఇంగ్లీషును సహభాషగా కొనసాగించడానికి వీలుగా వచ్చే పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెడుతున్నట్టు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభను ప్రారంభిస్తూ ప్రకటించారు.

జాతీయ సమైక్య సాధనకు హిందీ అవరోధం కారాదని ఆయన వక్కాణించారు.

పార్లమెంటు వచ్చే సమావేశం నవంబర్ 19 వ తేదీన ప్రారంభం కానున్నదని ఆయన చెప్పారు.

హిందీని అధికార భాషగా రాజ్యాంగం ఆమోదించిందని, కాబట్టి పార్లమెంటు శాసనం చేయకపోతే 1965 జనవరిలో ఇంగ్లీషు అధికార భాషా స్థానాన్ని కోల్పోతుందని ఆయన వివరించారు.

అదేదీ ఇంకా చాలాదూరం వున్నప్పటికీనూ - హిందీ ప్రాంతాలలో నివసించేవారి భయాందోళనలను తొలగించడానికి ఈ చర్య తీసుకొంటున్నామని ఆయన తెలియజేశారు.

"హిందీని పూర్తిగా అభివృద్ధి చేసుకునేవరకు, దాన్ని ప్రజలు బాగానేర్చుకునే వరకు ఇంగ్లీషు వుండకతప్ప"దని ఆయన స్పష్టంచేశారు.

ఇంగ్లీషు అన్నిరాష్ట్రాలలోను సమర్థ్య భాషఅని, రాష్ట్రాలమధ్య, వాటికి కేంద్రంతోను ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూవుంటాయని ఆయన అన్నారు.

వచ్చే అయిదేళ్ళలో ఇంగ్లీషును తొలగిస్తే దేశంలో అనైక్యం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఇలా మాట్లాడినందుకు హిందీ మాట్లాడేవారు నన్ను విమర్శిస్తారని నాకు తెలుసు కాని, విభిన్న ప్రాంతాలవారిమధ్య సమైక్యతత్వం సాధించడానికి ఈ బిల్లును తీసుకు[illegible] పాకిస్తాన్, చైనాలు ఇందుకు పూనుకొన్నవని హోం మంత్రి చెబుతూ దేశ సమైక్యం నిల్గ ఈ చర్యలను మనం తట్టుకొనగలుగుతున్నామన్నారు

అఖిల భారత స్వీయులు, సామ్యవాదులు కాంగ్రెసువారే - ఈ మూడు దేశసమైక్యాన్ని సాధించే కిష్టులని ఆయన అన్నారు

వచ్చే - ఎవేదాలు ఏర్పరిచే వాటి నివిస్కారానికి ఎనలు దౌర్జన్య పద్ధతులను అవలంబించరాదని, ప్రజాస్వామిక విధానాల ద్వారా వాటి పరిష్కారానికి యత్నించాలని శ్రీ శాస్త్రి విజ్ఞప్తిచేశారు.

జాతీయ సమైక్యసాధన మండలి సూచించిన శాంతి ప్రతిజ్ఞావత్రాలు దేశమంతటా అక్షరాలా పాటింపబడుతున్నవని శాంతియుత విధానాలపట్ల విశ్వాసంగలవారంతా వాటిపై సంతకాలు చేయవలసిందని తాను కోరుతున్నానని ఆయన చెప్పారు

కాంగ్రెస్ కార్యక్రమాలకు, విధానాలకు, కమ్యూనిస్టు, జనసంఘం, స్వతంత్ర, పి ఎస్ పి. సోషలిస్టుల విధానాలకు గల వ్యత్యాసాలను శ్రీ శాస్త్రి వివరిస్తూ దేశ సమైక్యం, ప్రజాస్వామ్యం. అధికార వికేంద్రీకరణ సోషలిజం కాంగ్రెస్ లక్ష్యంకాగా ఇతర పార్టీలు అనైక్యానికి. అధికార కేంద్రీకరణకు, మతతత్వవ్యాప్తికి దోహదం చేసే పద్ధతులను కోరుతున్నవన్నారు.

కేవలం ప్రతిఘటించాలన్న దృష్టితోనే ప్రతిపక్షాలు కాంగ్రెస్‌ను వ్యతిరేకించడం విచారకరమని ఆయన అన్నారు.

అత్యవసర వస్తువుల ధరలు పెరగడాన్ని గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావిస్తూ ఉత్పత్తి అధికమైతేనే గాని ధరలు పెరగడం తప్పదని అందువల్లనే ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొనవలసిన స్థితి ఏర్పడుతున్నదని అన్నారు

వివిధ రంగాలలో నేడు అభివృద్ధి కృషి కొనసాగుతున్నదని. ఈ అభివృద్ధి సాధన కోసం ఎక్కువభారాన్ని మోయవలసిందిగా ప్రజలను కోరడం జరుగుతున్నదని శ్రీ శాస్త్రి చెబుతూ ప్రజలపై భారాన్ని పెంచకుండా అభివృద్ధిని సాధించే అవకాశం వున్నదా అన్న విషయాన్ని ప్రణాళికా రచయితలు పరిశీలించాలన్నారు.

యువకులు మానసికంగాను, శారీరకంగాను కూడా క్రమశిక్షణను అలవరచుకొనవలెనని, భాష, మతం, ప్రాంతం వంటి సమస్యల విషయంలో ఉద్రేకంతో వ్యవహరించరాదని హోం మంత్రి సలహా ఇచ్చారు

యువకులలో పెక్కుమంది తమ చదువులు పూర్తి అయిన తర్వాత తమ స్వస్థానాలను ఎడిచి వెళ్ళడానికి ఇష్టపడక పోవడం విచారకరమని, వెనుకబడిన ప్రాంతాలలో వైద్యులు ఉపాధ్యాయులు వంటివారి కొరత ఎక్కువగా వున్నదని అన్నారు.

మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభకు దేశమంతటనుంచి అయిదువేల మంది పైగా ప్రతినిధులు హాజరైనారు.

ఇంగ్లండు, రష్యా, అమెరికా, యుగోస్లావియా, ఐక్యఅరబ్ రిపబ్లికులనుంచి కూడా సౌహార్ద ప్రతినిధులు వచ్చారు.

యమునానది పొంగి 45 గ్రామాల ముంపు

వరదమట్టం మంగళవారం నాటికి మరింత పెరగగల సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— యమునానది నీటిమట్టం నేటి సాయంత్రం ఇక్కడ ప్రమాద సూచిని దాటి నదికి ఇరుప్రక్కలా వున్న 45 గ్రామాలను ముంచివేసింది.

యమునానది వంతెనవద్ద నీటిమట్టం నేటి రాత్రి 8-30 గంటలకు 672 2 అడుగులు వున్నది

మంగళవారం ఉదయానికి నీటిమట్టం 675 అడుగుల వరకు పెరిగినచ్చునని కేంద్ర జల, విద్యుత్ కమిషన్‌వారు చెబుతున్నారు. యమున నీటిమట్టం ఇంకా పెరిగితే మరి ఎది గ్రామాలకు వరద ప్రమాదం ఏర్పడుతుంది

ఇప్పటివరకు వచ్చిన వరదవల్ల 15 వేల ఎకరాల పంటకు నష్టం వాటిల్లినదని అధికారులు తెలియజేశారు

వరద నీటిమట్టం 675 అడుగుల వరకు పెరిగితే ఆరువేల మంది ప్రజలను 12 వేల పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించవలసి వుంటుంది

ఇప్పటివరకు రెండువేల మంది ప్రజలను అయిదు వేల పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు

నది నీటిమట్టం పెరిగితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి 12గ్రామాల సమీపంలో 22 నీటి పడవలను సిద్ధంగా వుంచారు.

జీలంనదికి వరద

జీలంనది వరదవల్ల కాశ్మీర్‌లో 20 గ్రామాలకు నష్టం వాటిల్లినది అయితే ప్రస్తుతం ఆ నది నీటిమట్టం తగ్గుతున్నది

శ్రీ నగర్‌కు 20 మైళ్ళ దూరంలో వున్న సంగమ్‌వద్ద నీటిమట్టం తగ్గు

టెక్కలికి మంత్రి శ్రీరామచంద్రారెడ్డి రాక

టెక్కలి, సెప్టెంబర్ 24 — రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి శ్రీయస్. రామచంద్రారెడ్డి, 18 వ తేదీన యిక్కడకు వచ్చారు. టెక్కలి తాలూకా రైతు సంఘం ఆధ్యక్షులు శ్రీ డి. యస్. రెడ్డి మంత్రిని పూలమాలాంకృతులను చేసి, స్వాగతం ఇచ్చారు.

టెక్కలి, పాతపట్నం తాలూకాలలోని, 1500 మంది రైతులు శ్రీ రామచంద్రారెడ్డికి భూమి శిస్తు పేం పుదలపై మహజరు సమర్పించారు.

శిస్తు పెంపుదల మూలంగా రైతు చెల్లించే పన్ను నాలుగు రెటుగా కూడా పుండవచ్చునని ఆ మహజరులో పేర్కొన్నారు.

ఆ రెండు తాలుకాలలోను, తిరిగి సర్వే చేయాలని, చిన్న నీటి పారుదల పథకాలు పంచాయతీ సమితులనుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకొనాలని కూడా అర్థించారు.

గ్రామాల పునర్వ్యవస్థీకరణ నిలుపుదల చేయాలని వారు కోరారు. దాదాపు రెండు వందలమంది రైతులు వ్యక్తిగత పిటిషన్‌లు సమర్పించారు.

మంత్రి శ్రీరామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సాధ్యమైన సహాయాన్ని చేయగలమని హామీ యిచ్చారు.

స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో రైతు ప్రతినిధులు, జిల్లా కలెక్టరు, నెపెల్ మెంటు, టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారులు సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ బి. కూర్మన్న, శాసనసభ్యులు శ్రీ ఆర్. సత్యనారాయణ, టెక్కలి రైతుసంఘం అధ్యక్షులు శ్రీ డి. యస్. రెడ్డి, పాతపట్నం రైతు సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. రామచంద్రరావు, టెక్కలి సమితి అధ్యక్షులు శ్రీ ఆర్ రామమూర్తినాయుడు ప్రభృతులు ఆ చర్చలో పాల్గొన్నారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం సెనేట్ ఎన్నికలు

శ్రీయుతులు బెండి కూర్మన్న, టి. యస్. రామారావు పోటీ

వాల్తేర్, సెప్టెంబర్ 24— ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ నియోజక వర్గం నుంచి, ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటుకు త్వరలో జరుగనున్న ఎన్నికలలో, శాసన మండలి సభ్యులు శ్రీ బెండి కూర్మన్న, శ్రీ టి. యస్. రామారావులు దాఖలుచేసిన అభ్యర్థి పత్రాలను అంగీకరించారు. సెనేట్‌లో ఒకస్థానానికి పోటీ జరుగుతున్నది.

అక్టోబర్ అయిదవ తేదీన ఓటర్లకు, ఓటింగ్ పత్రాలను అందజేస్తారు వాటిని, అక్టోబర్ 16 వ తేదీ నాలుగు గంటలలోపుగా పంపాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ తెలియజేస్తున్నారు

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 24—

విజయవాడలో:

బంగారం పాట్లా (10 గ్రాములు)	124 50
.. మూసా	124 00
నవరన్	98-00
వెండి 1 కిలో గ్రాము	217-00
.. 10 గ్రాము	2-20
మద్రాసులో: బంగారం రెడీ	126-80
పార్వర్డ్	124-80
నవరన్	97-00
వెండి 1 కి 11 గ్రా	224 50
వెండి 10 గ్రా	2-30
కలకత్తాలో: వెండి రెడీ	220 21
వెండి పార్వర్డ్	220 00
నవరన్	98-50
బొంబాయిలో: బంగారం రెడీ	123-55
పార్వర్డ్	122-55
నవరన్	95 25
వెండి రెడీ	220 20
ఫార్వర్డ్	221-30

బొంబాయి మార్కెట్

అమదుల	164-12
ఎరుపగ	247-10
అవిసెగింజలు	39-44
వత్తిగింజలు	104-00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	160-00
పాతవి	220-00
రాజమండ్రిలో కొత్తవి	150-00
పాతవి	200-00
అమలాపురంలో: కొత్తవి వెయ్యి	140-00
పండుకి ..	200-00
పాలకొల్లులో	195-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

గండేరా (1000 కి)	273-00
గండేరా చిప్పకాయ	215-00
టగుమా ..	265-00

గోతామల ధరలు

గోతమలు 100 కి: డి. దళ్లు,	133 00
పార్వర్డ్ సెప్టెంబర్	114-00
దొండపండు 100 కి:	111-00

కృష్ణా జిల్లాలో శిస్తు బకాయిల వసూలు

వాయిదా వేయాలని

శ్రీ కె. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

బందరు, సెప్టెంబర్ 24—కృష్ణా జిల్లా గ్రామోద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ కూనపరెడ్డి సుబ్రహ్మణ్యం ఈ క్రింది విధముగా ప్రకటిస్తున్నారు.

"ఈ మధ్య కురిసిన అధిక వర్షాలకు కృష్ణాజిల్లాలో పంటలు చెట్టు తిన్నాయి. ముఖ్యముగా బందరు తాలూకాలోని పంటచేలు సీట మునిగిపోయి పొలాల మీదుగా రెండడుగుల వరకు నీరు ప్రవహించింది. గ్రామాలకు గ్రామాలు జలమయమైనాయి. ఇండ్లు పడిపోయినాయి. పొలాలలో వేసిన ఎరువులు కొట్టుకొని పోయాయి. పశువులకు గడ్డిలేదు. ఇటువంటి పరిస్థితులలో శిస్తులు బుణాలు వగైరా బకాయిలు వసూలు చేయమని పై అధికారులు పత్తిడి చేయుచున్నారు. వసూలు చేయకపోతే తర్యతీసుకుంటామంటున్నారు. ప్రజల పరిస్థితి చూస్తే హృదయ విదారకంగా వున్నది. అధికారుల వుత్తర్వులు వీటికి విన్నంగా వుండున్నాయి. ఉద్యోగస్థుల గ్రామోద్యోగులు వీటి మధ్య నలిగి పోతున్నారు. పరిస్థితులను గమనించే అధికారులు, శిస్తులు, బుణాలు అన్ని రకాల బకాయిలు వసూలు వాయిదా వేయాలనీ, మా పరిమీద తర్యతీసుకోరాదని" కోరుతున్నాను.

అఖిల భారత జనసంఘ్

రాజమండ్రిలో కార్య సమితి సమావేశాలు

రాజమండ్రి, సెప్టెంబర్ 24—భారతీయ జనసంఘ్ కార్య సమితి సమావేశాలు సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు రాజమండ్రిలో జరుగుతాయి.

దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, వివిధ రాష్ట్రాలలో శిస్తు విధింపు, వ్యతిరేక ఉద్యమం, భారత ప్రభుత్వం, చైనావల్ల అవలంబించుతున్న విధానం, జాతీయ భాషా సమస్యలు, ఇంకా ఇతర ముఖ్య సమస్యలు ఆ సమావేశాలలో చర్చిస్తారు

పార్లమెంటులో జనసంఘ్ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు, కాశ్మీర్ జనసంఘ్ నాయకులు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా ప్రభృతులు పై సమావేశాలలో పాల్గొంటారు.

ఈ సందర్భంలో రాష్ట్ర కార్యకర్తల శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

జనసంఘ్ ప్రాంతీయ ప్రతినిధి సభకు ఎన్నికలు జరుగుతాయి.

సమావేవాలలో పాల్గొనువారు. శ్రీ ఎ. రామారావు, అడ్వకేట్, రాజమండ్రి, చిరునామాకు వ్రాయవలసిందిగా జనసంఘం కార్యదర్శి శ్రీ దీన దయాళ్ ఉపాధ్యాయ తెలియజేస్తున్నారు

శ్రీ మాదెళ్లపూడి పుత్రసత్యశర్మ షష్టిపూర్తిమహోత్సవం

కాకినాడ, సెప్టెంబర్ 24—చిరకాలము ప్రాథమికోపాధ్యాయులుగా పనిచేసి, ప్రాథమికోపాధ్యాయ సంస్థలను స్థాపించి, సాంఘిక రాజకీయ కళారంగములలో మిక్కిలి కృషి సల్పిన శ్రీ మాదెళ్ళపూడి పుత్ర సత్యశర్మగారి షష్టిపూర్తి మహోత్సవము ఇటీవల పెద బ్రహ్మదేవం (కాకినాడ తాలూకా) గ్రామంలో అతివైభవంగా జరిగింది. శ్రీ జటావల్లభుల పురుషోత్తం సభకు అధ్యక్షత వహించారు.

సామర్లకోట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రారంభోపన్యాసమిస్తూ శ్రీ శర్మను ప్రస్తుతించి మూలన వస్త్రములు సమర్పించారు. కాకినాడ నియోజకవర్గశాసన సభ్యులు శ్రీ దంటు భాస్కరరావు, "ప్రవ్యాత హాస్యరచయిత" శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రిగార్లు పువన్నసిస్తూ శ్రీ శర్మగారి జీవితాన్ని ప్రస్తుతించారు. కడప నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ రేయళ్ళ తిరుపతిరావు శ్రీ శర్మగారి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు శ్రీ మాదెళ్ళపూడి వీరభద్రరావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ యెక్కిమాల రామస్వామి ఆచార్యులు వేదమంత్ర పఠనం గావించారు. పెద బ్రహ్మదేవం పంచాయతీ బోర్డువారు, ఆంధ్రకళాపరిషత్తు (కాకినాడ), శ్రీ నవ్య సాహిత్య సమితి (పెద్దాపురం) శ్రీ లలిత కళాపీఠం (సామర్లకోట) పూర్వ గోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం కొత్తూరు పాఠశాల, ఆయా ధర్మరాయపురం పాఠశాల మొదలగు అనేక సంస్థలవారు శ్రీ శర్మగారికి సన్మాన పత్రములను సమర్పించి, సన్మానించిరి.

శ్రీ కాశరపత్రి కృష్ణశాస్త్రి, శ్రీ జ్ఞానానంద కవి, శ్రీ చంద్రపట్ల రామారావు, శ్రీ మల్యాల జయరామయ్య, శ్రీ రాళ్ళపల్లి వెంకటరావు శ్రీ కొవ్వలి వెంకటరావు ప్రభృతులు కవితా విరాజనము గావించిరి శ్రీ కటంపంటి రామశాస్త్రి (తారకం), శ్రీ దర్భా రాంషా, శ్రీ విద్వాన్ పోచిరాజు శేషగిరిరావు, శ్రీ ఆకెళ్ళ వ్యాఘ్రవ్ శ్రీ అన్నల వెంకటరావు, "హాస్య సిద్ధహస్త" శ్రీ గుండికోట జోగినాథం ప్రభృతులు శ్రీ శర్మగారిని అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ జి. అన్నదాత "బాపూజీ" పేరు పాత్రాభినయం గావించారు. శ్రీ మాదెళ్ళపూడి వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.



తూర్పుగోదావరిజిల్లా చేనేత కాంగ్రెసు మహాసభలను ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పెద్దాపురంలో ఇటీవల ప్రారంభించినప్పుడు శ్రీ ఎం. రామారావు స్వాగతోపన్యాస మిస్తున్నప్పటి దృశ్యం

మద్రాసులో శ్రీ కోరాడకు ఘన సన్మానం

మద్రాసు, సెప్టెంబర్ 24—మద్రాసు ఆంధ్ర యువ కళాభారతి వారు ప్రఖ్యాత అంతర్జాతీయ నర్తకులు నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావుగారికి "ఉడ్‌లాండ్స్" హోటల్ ఆవరణలో ఈనెల 19 వ తేది సాయంత్రం మన సన్మానము జరిపారు. సభకు మద్రాసు సంగీత నాటక అకాడమి కార్యదర్శి శ్రీ ఇ. వి. కృష్ణ అయ్యర్ అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు శ్రీ క్రిష్ణ అయ్యరు మాట్లాడుతూ కూచిపూడి నాట్యమును విమర్శనా పద్ధతులలో చక్కని శాస్త్రీయ నృత్య సాంప్రదాయముగా సంస్కరించి దేశం నలుమూలలోనేగాక విదేశములలోను విజయవంతముగా ప్రదర్శించి ఎనలేనికీర్తి నార్జించిన నర్తకులు శ్రీ కోరాడయని ప్రస్తుతించారు. ప్రఖ్యాత నర్తకీమణులగు శ్రీమతి యింద్రాణి, శ్రీమతి రీటా చటర్జి, కుమారి యామిని క్రిష్ణమూర్తి మొదలగువారు శ్రీ కోరాడ వద్దనే కూచిపూడి నాట్యము నేర్చుకొని బహుళ ప్రచారము గావిస్తున్నారని అట్టి కోరాడ కళాసేవను పురస్కరించుకొని సన్మానించుట చాల ఆనంద దాయకమని ఆయన పల్కారు.

తరువాత శ్రీ వి. రాఘవరావు, శ్రీ వి. జె కుమార్ గార్లు శ్రీ కోరాడ్ కూచిపూడి నాట్యకళాసేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

అనంతరము శ్రీమతి శ్రీవంతి రామచంద్రన్ రజతకలశము, కాశ్మీరు శాలువ, చందన తాంబూలాదులచే శ్రీ నాట్యాచార్య కోరాడను సత్కరించి సన్మానించారు.

శ్రీ కోరాడ సన్మానమునకు ఉచితరీతిని సమాధానమిస్తూ కూచిపూడి నాట్యము నేటి భరతనాట్యమగు తంజావూరు సాంప్రదాయమునకు మాతృదేవత యని భారతీయ సంస్కృతిని తనద్వారా చక్కగా వ్యక్తము చేయనని, అష్టమ హస్త కూచిపూడి నాట్యకళ నేడు ప్రజల ఆదరాభిమానములను పొందుట చాల ఆనంద దాయకమని పల్కారు. తదనంతరం శ్రీ కోరాడ శిష్యురాలు కుమారి కనకలతచే కూచిపూడి నాట్యము ప్రదర్శింపబడింది.

సభానంతరము శ్రీ కోరాడ గౌరవార్థము విందు జరిగినది. ఆంధ్ర యువ కళాభారతి కార్యదర్శి శ్రీ కె. రామారావు వందన సమర్పణము చేశారు.

శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర ఆంధ్ర గ్రంథాలయం

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, సెప్టెంబర్ 24— ఈ నెల 16వ తేదీన శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర ఆంధ్ర గ్రంథాలయం సాధారణ సంఘ సమావేశం; శ్రీ బచ్చు వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన జరిగింది. నూతన సంవత్సరముకు యీ క్రింది పేర్కొనబడిన వారు కార్యనిర్వహక వర్గముగా ఎన్నుకొనబడిరి.

శ్రీయుతులు: బచ్చు వెంకటేశ్వర్లు, (అధ్యక్షులు) మాజేటి రామమోహనరావు తెలప్రోలు పెంకటేశ్వర్లు, బాబాకొల్లి సుబ్రహ్మణ్యం. (ఉపాధ్యక్షులు) చింతా సర్వారావు. (కార్యదర్శి) బచ్చు పాండురంగారావు (సహాయ కార్యదర్శి) గ్రంథిలక్ష్మణ స్వామి. (కోశాధికారి) ఆలపాటి రామచంద్రరావు (భాండాగారాధిపతి) బచ్చు క్రిష్ణయ్య గోరవరపు కృష్ణమూర్తి, కొల్లివర శ్రీరాములు, దోకుపర్తి వీరరాఘవయ్య, కవిగిళ్ళ రామమోహనరావు, ఆనుమాలశెట్టి శ్రీరాములు, కొండెపు చినరామయ్య, నండిపాటి ప్రసాదరావు, కూరపాటి కృష్ణమూర్తి, ఏపకోటి లక్ష్మీనరసింహ్యం, గ్రంథి బాలకోటేశ్వరరావు, తల్లం సత్యనారాయణ, గ్రంథి వెంకటరామారావు, కొప్పురాపూరి మల్లయ్య, (సభ్యులు)

మహిళా కూలీ విధానం, నిర్మాణ సహకార సంఘాల సమస్యలపై సెప్టెంబర్ 26 వ తేదీన నాగపూరులో అఖిల భారత విద్యార్థి సమితి జరుగుతుందని న్యూఢిల్లీ వార్త.

శాసనమండలి ఎన్నికలు

ప్రాథమికోపాధ్యాయులకు వోటు హక్కు కలిగించాలని రెవిన్యూ మంత్రికి విజ్ఞప్తి

సోంపేట, సెప్టెంబర్ 24 — ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ నెల 18 వ తేదీన సోంపేట వచ్చిన సందర్భంలో ఆయనకు శ్రీ మార్పు బాలక్రిష్ణమ్మ (జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి) జిల్లాలో వున్న ఉపాధ్యాయుల పరిస్థితులపై మెమొరాండం అందజేశారు.

ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం విషయంలో నెలల తరబడి జాప్యం జరుగుతున్నదని, జీతాలు బట్వాడా విషయంలో ప్రభుత్వం "ఎడ్యుకేషన్ ఫండ్సు" కేటాయించి ప్రతి నెలా జీతములు సక్రమంగా అందేటట్టు చూడాలని వారు మెమొరాండంలో కోరారు.

ఇంక్రిమెంట్లు యింతవరకూ లేవనీ, ఈ లోటుపాట్లు సరిదిద్ది రావలసిన అదనపు జీతములు, ఇంక్రిమెంట్లు వెంటనే ఇప్పించవలసిందని వారు విజ్ఞప్తిచేశారు తరుపు భత్యం, మూలవేతనంతో కలుపుతూ విర్గయించిన కొత్త స్కేళ్ళు ఇంతవరకు స్థానిక సంస్థలకు వర్తింపజేయలేదని, వెంటనే ప్రభుత్వం ఈ స్కేళ్ళను స్థానిక సంస్థలకు వర్తింపచేయాలని కోరారు.

ఉపాధ్యాయులకు ప్రావిడెంటు ఫండు పెన్షనుతోబాటు ఇన్సూరెన్సు సౌకర్యమును కూడా కలుగజేయవలసిందని వారు తమ మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచవలసినదని, ప్రాథమికోపాధ్యాయులకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలలో ఓటువేసే అవకాశము కల్పించవలసిందని కోరారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మెమొరాండమును తదివి జీతాలు ఇవ్వడంలో ఆలస్యము కావడానికి కారణములు అచ్చటే నున్న సోంపేట సమితి అధ్యక్షులను, మండల సమితి అధ్యక్షులను, బి. డి. ఓ. గార్లను అడిగి యథార్థ పరిస్థితులు తెలుసుకొని వెంటనే దాన్కి కేటాయింపు జరిగేటట్టు చేయగలనని చెప్పారు.

మెమొరాండంలోని మిగతా విషయాలను సానుభూతితో పరిశీలించగలనని ఆయన తెలియజేశారు.

సుర్జిని గ్రామ మునసబుకు రెండేళ్లు కఠినశిక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, సెప్టెంబర్24—శ్రీకాకుళం అడిషనల్ జిల్లా మున్సిఫ్ శ్రీ యం. వెంకట్రావు పాతపట్నం తాలూకా సురిజిని గ్రామ మున్సబు కె. కృష్ణమూర్తిని ఐ. పి. సి. 209 క్రింద విచారించి రెండు సంవత్సరముల కఠినశిక్ష విధించారు.

కృష్ణమూర్తి 1958 సంవత్సరంనుంచి 1959 వరకు 13,000 రూపాయలు రెవిన్యూ ద్రవ్యమును దుర్వినియోగం చేశాడని, పాలకొండ తహశీల్దార్ శ్రీ బుర్రా భాస్కరశాస్త్రి దర్యాప్తుచేసి కేసుపెట్టగా హైదరాబాదు క్రియేటర్లాండ్ సి. ఐ. డి. సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. సుబ్బారావు పరిశోధన చేశారు.

ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె. ప్రకాశరావు పని చేశారు.

శ్రీ గోగినేని వెంకట సూర్యనారాయణ మృతికి సంతాప తీర్మానం

విజయవాడ, సెప్టెంబర్ 24—ఆంధ్ర ప్రొడ్యూస్ ఎగుమతుల సంఘ సమావేశం శ్రీ కె. యస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన గత శుక్రవారంనాడు జరిగినది.

స్వర్గీయ శ్రీ గోగినేని వెంకటసూర్యనారాయణ అకాల మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.

వీరి జ్ఞాపకార్థం సంఘ సభ్యులు తమ సుకాలాలను మూసివేశారు.

"భూమిశిస్తు బిల్లు పునఃపరిశీలన చేయాలి"

గుంటూరుజిల్లా భారతీయ జనసంఘ్ తీర్మానం

గుంటూరు, సెప్టెంబర్ 24—గుంటూరు జిల్లా భారతీయ జనసంఘ్ సర్వసభ్య సమావేశం ఈ నెల 16 వ తేదీన గుంటూరులో శ్రీ ధర్మవరపు రామనాథం అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో సంఘ పురోభివృద్ధికై నిర్మాణ కార్యక్రమాలను నిర్ణయించుకొనిన విమ్మట, భూమిశిస్తుల హెచ్చింపు బిల్లు, ఆక్రాయి పన్ను, అమ్మకపు పన్ను విధాన సమీక్ష, మొదలగు సమస్యలను గురించి ప్రాంతీయ జనసంఘ్ సహాయ కార్యదర్శి శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వర్లు, శ్రీ నందిరాజు శ్రీహరి, శ్రీ వి. సుబ్బుసింగ్, శ్రీ మున్నలూరి బాపిశెట్టి ప్రభృతులు ప్రసంగించారు.

సభలో ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు:

"ఇప్పటికే ప్రభుత్వంవారు పలురూపములుగా పన్నులు విధించుచున్నందున, ప్రజానీకము పలు కష్ట నష్టములను ఎదుర్కొనుచున్న దృష్ట్యా, భూమి శిస్తుల హెచ్చింపు బిల్లును, పునఃపరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం వారికి తిరిగి పంపవలసినదిగా, రాష్ట్రప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

"ఒకేచోట అమ్మకపు పన్ను విధింపు పద్ధతి అమలు జరుగునట్లు అమ్మకపు పన్ను చట్టమును సవరింపవలసినదని. ఇప్పటికే నిత్యజీవితావసర వస్తువుల ధరలు విపరీతముగా వృద్ధి చెందినందున, 'ఆక్రాయి పన్ను విధానమును" ఉపసంహరించుకొనవలసినదని, ప్రభుత్వ బస్సుల నిర్వహణ కార్యక్రమం విఫలమైనందున, ప్రైవేటు బస్సులకుకూడా అనుమతి ఇప్పించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానాలు చేశారు.

నూతన కార్యవర్గంగా ఈ క్రిందివారు ఎన్నికయ్యారు: అధ్యక్షులు: శ్రీ కొల్లి బసివిరెడ్డి. ఉపాధ్యక్షులు: శ్రీ ధర్మవరపు రామనాథం. ప్రధానకార్యదర్శి: శ్రీ టి. రామాచార్యులు. సహాయ కార్యదర్శులు: శ్రీ కె. రామరావు, శ్రీ బి. రవీంద్రనాథ్. శ్రీ తల్లం బాపారావు కోశాధికారి, మరి 16 మంది కార్యవర్గసభ్యులను కూడా ఎన్నుకొన్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీ టి రామాచార్యులు వందనసమర్పణతో సమావేశం ముగిసింది.

విజయవాడ ప్రభుత్వ కళాశాలలో ప్రణాళిక వారోత్సవాలు

విజయవాడ, సెప్టెంబర్ 24-స్థానిక ఎస్. ఆర్ ఆర్.సి.వి ఆర్. కళాశాలలో ప్లానింగ్ ఫోరం, ఆధ్వర్యాన ఈ నెల 26 వ తేదీ నుంచి అక్టోబర్ 27 వ తేదీ వరకు ప్రణాళిక వారోత్సవాలు జరుగగలవు.

ఈ ప్రణాళిక వారోత్సవాలకు, ఈ సందర్భంలో ఏర్పాటు అయిన ప్రణాళిక సమాచార కేంద్రం, ప్రణాళిక ప్రదర్శనానికి శ్రీ పి వి. భయంకరాచార్య (పంటపర్వ ప్రణాళికల ప్రచార కళాశాలాధిపతి, గుంటూరు) ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. కృష్ణయ్య అధ్యక్షత వహిస్తారు ఆనంతరం ఆ రోజు కవి సమ్మేళనం జరుగుతుంది.

సెప్టెంబర్ 27 వ తేదీన కటుంబ నియంత్రణంపై జరిగే గోష్ఠికి శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (ఎం పి) అధ్యక్షత వహిస్తారు. 29 వ తేదీన శ్రీ పి. ఆదినారాయణ అధ్యక్షతన ఇండియా ప్రణాళికపై చర్చ జరుగుతుంది. అక్టోబర్ 1వ తేదీన ప్రణాళికలపై జరిగే గోష్ఠికి శ్రీ పి అప్పారావు అధ్యక్షత వహిస్తారు. అక్టోబర్ 2వ తేదీన డాక్టర్ టి. వి. ఎస్. తలపతిరావు. (ఎం ఎల్. ఎ) అధ్యక్షతన జరిగే గాంధీజయంతి ఉత్సవాలలో శ్రీయుతులు గోరా, అచంట లక్ష్మీనరసింహం ప్రభృతులు ప్రసంగిస్తారు.

కృష్ణానది నీటిమట్టం

కృష్ణానది నీటిమట్టం 8 . 0 అడుగులు.

నందిరాడలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

రాజానగరం, సెప్టెంబర్ 24—తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పంచాయతీ సమితిలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన ఆదర్శ గ్రామం నందిరాడలో సెప్టెంబర్ 21 వ తేదీన, బడిపిల్లల మధ్యాహ్న భోజన పథకానికి, రాజానగరం యునైటెడ్ సెంఘాధ్యక్షులు శ్రీ ఉల్లి వెంకటరత్నం ప్రారంభోత్సవం చేస్తూ - ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా పథకంక్రింద పిల్లలను పాఠశాలలకు రావాలనిందిగా ప్రోత్సాహించడానికై సహకరించే ఈ పథకానికి, ఆహార పదార్థాలను ఉచితంగా సరఫరా చేసిన అమెరికన్ "కేర్" సంస్థకు తమ కృతజ్ఞతను తెలియజేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు నందిరాడ పంచాయతీ అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి సుదర్శనరావు అధ్యక్షత వహించారు.

సమితి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సయ్యద్ షామీరుల్లా స్వాగతం చెప్పారు.

రాజానగరం పంచాయతీ సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ పీనపాటి వెంకటరత్నం, స్కూళ్ళ జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ వాడపల్లి పేరేశ్వరశర్మ, నందిరాడ పురప్రముఖులు శ్రీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం రాజానగరం ఆంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి విద్వాన్ హితార్థి, సహాయ కార్యదర్శి శ్రీ మొండ్రేటి నరసింహారావుగారలు ప్రసంగించారు.

పాఠశాల సహాయోపాధ్యాయులు శ్రీ కొల్లూరి నరసింహారావు వందన సమర్పణ చేశారు.

టెక్కలిలో

టెక్కలి సమితి ఉన్నత ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి టెక్కలి పంచాయతీ సమితి విద్యా విస్తరణ అధికారి శ్రీ ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

సమితి బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ కె. కామేశ్వరరావు ఈ పథకానికి ప్రారంభోత్సవం చేశారు పట్టణ పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ జి. నీలకంఠం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అఖిల భుజంగరావు ప్రభృతులు పాల్గొన్నారు.

నాగపూర్ ఆంధ్ర విద్యార్థి సంఘం

శ్రీ కె. లక్ష్మీపతిరావు అధ్యక్షులుగా ఎన్నిక

నాగపూర్, సెప్టెంబర్ 24— ఈ నవంబరు నాగపూర్‌లోని ఆంధ్ర విద్యార్థి సంఘ ఎన్నికలలో ఈ క్రింది వ్యక్తులు ఎన్నికైనారు:

అధ్యక్షులు: శ్రీ కె లక్ష్మీపతిరావు, ఉపాధ్యక్షులు - శ్రీ ఎం. సత్యనారాయణ, కార్యదర్శి: శ్రీ కె షరీఫ్; ఉపకార్యదర్శి శ్రీ వి ముదలి మోహనరావు, కోశాధికారి: ఆర్. ఆర్. ఆర్. చైతన్యరావు. కుమారి జె. అమృత వల్లిని విద్యార్థినులనుంచి కోఆప్టు చేసికొన్నారు.

ఈ సందర్భంలో ఈ నెల 16 వ తేదీన జరిగిన సభకు శ్రీ డి ఎస్. సుబ్రహ్మణ్యం (ప్రిన్సిపాల్, ఎల్.ఐ.సి. ట్రైనింగ్ కాలేజ్) ప్రారంభోత్సవం చేశారు.

ప్రొఫెసర్ వి ఎస్. మూర్తి కూడా సభలో ప్రసంగించారు తరువాత జరిగిన వినోద కార్యక్రమాలలో శ్రీయుతులు జి వెంకటేశ్వరు. కోటిలింగం వి. కృష్ణమూర్తి, షరీఫ్. వి. ఎస్. శాస్త్రి. కె. వి. ఎస్. కృష్ణ, వి. వి. శాస్త్రి, రామచంద్రరావు, పి. క్రిష్టయ్య ప్రభృతులు పాల్గొన్నారు. వందన సమర్పణతో సభ ముగిసింది.

నిడదవోలు పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఏర్పాటు

నిడదవోలు, సెప్టెంబర్ 24 — నిన్న సాయంత్రం డాక్టర్ బి వి. యల్ యన్. రాజుగారి అధ్యక్షతను, నిడదవోలు పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ జి సత్యనారాయణ, (ఆంధ్ర రాష్ట్ర మోటారు కార్మికుల సంఘం కార్యదర్శి) మాట్లాడారు. ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: డాక్టర్ బి.వి యల్ యన్. రాజు. ఉపాధ్యక్షులు: శ్రీ కొంపెల్ల కామేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి: శ్రీ సామన ప్రహ్లాద. మరి 18 మంది సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబర్ 26

(శక 1884 ఆశ్వయుజ 4)

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుంచి రిలే), 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ పలె, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుంచి రిలే). 12-10 జానపద గేయాలు: కృషీవలుని పాటలు. 12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుంచి రిలే). 1-30 మణిమాల: విభిన్నప్రాంతాల సంగీతం, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం: గిరిజనవాడల్లో సంక్షేమార్థాలు - ప్రసంగం: శ్రీ రంగారావు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 లలిత సంగీతం: ఎన్. పి. విజగన్నాధాచార్యులు. 8-10 నదీసుందరి: నాటిక రచన: అబ్బూరి రామకృష్ణరావు; సమర్పణ: బందా కనకలింగేశ్వరరావు, 8-00 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం, 8-55 పార్లమెంటులో ఈ వేళ (

రాజధానికి అతివృష్టి తెచ్చిన అపారనష్టం



ఇటీవల కురిసిన భారీ వర్షాలలో హైదరాబాద్‌లోని నయాపుల్ వంతెనకు పగుళ్లు ఏర్పడిన కారణంగా బండ్ల రాకపోకలను నిలిపివేసినప్పటి దృశ్యం



గత వారంలో అధిక వర్షాల ఫలితంగా హైదరాబాద్, లంగర్ హౌజ్ ప్రాంతంలో కుప్పకూలిన ఒక ఇల్లు

అదే ప్రాంతంలో చేసి, వర్షపు నీరు లోనికి రాగా నేలమట్టమై పోయిన కొన్ని పూరిండ్ల దృశ్యం

మశూచి నిర్మూలన దినము ఈ నాడే

ఈ ఉపద్రవాన్ని నిర్మూలించడం మీ విధి

టీకాలు వేయించుకోండి

జాతీయ మశూచి నిర్మూలనోద్యమం

ఆరోగ్య మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వము

D A 62. 400

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమనుగూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడిపదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థాల కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం-యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ 13. తపాల రుసుము రూ. 1-81. Phone: 229835

COTTAGE INDUSTRY. (AVN-13) P. B. 1262. Jamuna Road, Delhi-6

ఆంధ్ర యూనివర్సిటీ

కావలెను

ఈ క్రింది పదవులకై 20-10-1962 తేదీలోగా నిర్ణీత నారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

పదవి పేరు	శాఖ	ఉన్న పదవులు	జీతము స్కేలు
1. ప్రొఫెసర్	జియోలజీ	1	రు 800-50-1250
2. లెక్చరర్	కామర్స్	2	రు 250-25-500
3. ఫీల్డు వర్క్ సూపర్‌వైజర్-కమ్-లెక్చరర్	సోషియోలజీ అండ్ సోషల్‌వర్క్	1	రు 250-25-500

(1) యోగ్యతలు: జియోలజీ ప్రొఫెసర్: (1) భారత యూనివర్సిటీకి చెందిన ప్రథమ శ్రేణి లేక ఉన్నత ద్వితీయ శ్రేణి మాస్టర్ డిగ్రీ లేక విదేశీ యూనివర్సిటీకి చెందిన దానికి సమానమైన యోగ్యత. (2) డాక్టరేట్ స్థాయిలో రీసెర్చి డిగ్రీ లేక ఉన్నత ప్రమాణం గల ప్రచురింపబడిన గ్రంథాలు, మరియు (3) ఆనర్స్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులకు బోధన మరియు రీసెర్చికి సహాయపడడంలో కనీసం అయిదు సంవత్సరాల అనుభవము.

(2) కామర్స్ లెక్చరర్: కామర్స్ లేక బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో భారత లేక విదేశీ యూనివర్సిటీకి చెందిన ప్రథమ శ్రేణి లేక ఉన్నత ద్వితీయ శ్రేణి మాస్టర్ డిగ్రీ. డాక్టరేట్‌కలవారు, మరియు/లేక బోధనానుభవముకలవారు మరియు/లేక కామర్స్ లేక బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో ప్రథమ శ్రేణి డిగ్రీ కలవారికి ప్రత్యేకత ఇవ్వబడును.

(3) ఫీల్డు వర్క్ సూపర్‌వైజర్-కమ్-లెక్చరర్: సోషల్ వర్క్‌లో ప్రథమ శ్రేణి లేక ద్వితీయ శ్రేణి డిగ్రీ లేక తాత ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సోషల్ సైన్సెస్ అడ్మినిస్ట్రేషన్ డిప్లొమా లేక "లేబర్ వెల్‌ఫేర్" మరియు "పర్సనల్ మేనేజ్‌మెంట్" లో ప్రత్యేకతతో సోషల్ సైన్సెస్ డిప్లొమా.

దరఖాస్తు ఫారము, ఇతర వివరములకు ది రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు వారికి వ్రాయండి.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పేర్కొనబడిన చోట్లలో మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను

పశ్చిమ గోదావరి జిల్లా: అత్తిలి.

కృష్ణా జిల్లా: పెనుగంచిప్రోలు, గుడ్లవల్లేరు

సర్క్యులేషన్ మేనేజరు. "ఆంధ్రజ్యోతి"

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రణాళికా సంఘం ఏర్పాటు

ప్రభుత్వం యోచిస్తున్నట్టు రావూరు సభలో ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, సెప్టెంబర్ 24—

పంచాయతీరాజ్యంలో ప్రతి పని స్వంత పనిగా భావించి చేసిన నాడే అభివృద్ధి కార్యక్రమాలు విరివిగా జరగగలవని, అందుకు ప్రణాళిక అవసరమని మన రాష్ట్రానికి వేరుగా ఒక ప్లానింగ్ కమిషన్ వుండాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వివరించారు.

ఇక్కడకు 24 మైళ్ళ దూరంలో వున్న శ్రీ కె. గుప్తేశ్వరరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభకు హాజరైన రైతులు ఆమోదించారు.

అంతకుపూర్వం మంత్రి వంగిలి, తుర్రవారిపాలెం, నైదాపల్లె, ఏపూరు, గుండవోలు తదితర గ్రామాలలో పర్యటించారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి విస్తరణకు సంబంధించి అనేకమంది విజ్ఞప్తులు అందజేశారు.

సల్లమందు స్వాధీనం

ఇండోర్, సెప్టెంబర్ 24— నాలుగు లక్షల విలువచేసే ఎనిమిదిన్నర టణుగుల సల్లమందును ఒకఅంతర్రాష్ట్రీయ ముఠానుంచి స్వాధీనం చేసుకున్నారు. ఉదయం ఎక్సైజ్ అధికారులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు.

సల్లమందు ఉత్పత్తి ప్రాంతమయిన మాన్‌సూర్ నుంచి, దిల్లీకి కారులో సల్లమందును చేరవేస్తుండగా పట్టుకున్నారు.

నలుగురిని అధికారులు అరెస్టు చేశారు. లైసెన్సులేని మూడు ఆధునిక పిస్తోలులను, 20 తూటాలను, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు.

నెల్లూరు పాలిటెక్నిక్ కళాశాల

విద్యార్థుల సంఘానికి జిల్లా కలెక్టర్ చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, సెప్టెంబర్ 24— ఇక్కడి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థుల సంఘానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్. రాజగోపాల్ క్రితంరోజు గురువారం నాడు ప్రారంభోత్సవం చేశారు.

సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్తా అధ్యక్షత వహించారు. విద్యార్థులు శ్రీ యు. తులసి కె. తిలపతి. డి. రాధగోపాలకృష్ణదాసులు సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ రాజగోపాల్ ప్రసంగిస్తూ, దేశాన్ని అభివృద్ధి చేయడానికి, భారతదేశం చైనాను అనుకరించక, సాంకేతిక ప్రాతిపదికపై దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసే విధిత్తం, ప్రజాస్వామ్య విధానాన్ని చేబట్టినదని చెప్పారు.

నెల్లూరు పాలిటెక్నిక్ సాధించిన అభివృద్ధిని గురించి ప్రిన్సిపాల్ శ్రీ గుప్తా సాకల్యంగా వివరించారు.

శ్రీ ఎమ్. వి. శామ్యూల్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

గుడ్లవల్లేరులో గజదొంగ అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 24— గుడ్లవల్లేరు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. హెచ్. రంగనాయకులు సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ హెడ్ కానిస్టేబిల్ ఆర్. ఎస్. అయ్యర్ సహాయంతో ఎర్రని కేశపులు అనే దొంగను చోరీసొమ్ముతో అరెస్టు చేసి అతను చెప్పిన స్టేటుమెంటుపై గుడివాడలోని మార్వాడీ దుకాణములలో సుమారు నాలుగువేల రూపాయల ఖరీదుగల దొంగ సామానును స్వాధీనం చేసుకున్నారు.

ఈ దొంగసొత్తు కానుకొల్లు, కొంగర్లమూడి, రుద్రపాలెం, వెన్నవపూడి, మొదలగు గ్రామాలలో ఇటీవల జరిగిన నేరములకు సంబంధించినవని అనుమానిస్తున్నారు.

క్రీడాభిరామం:

తూర్పుగోదావరి జిల్లా బాడ్మింటన్ పోటీలు

కాకినాడ, సెప్టెంబరు 24 — "నేషనల్ ప్రిమేషన్‌క్లబ్" వారు నిర్వహిస్తున్న తూర్పుగోదావరిజిల్లా బాడ్మింటన్ ఎసోసియేషన్ సెలక్షన్ పోటీలు ఈ నెల 20 వ తేదీన ప్రారంభమయ్యాయి. జాతీయజండాను స్థానిక శాసనసభ్యులు శ్రీ దంటు భాస్కరరావు, జిల్లా సంయుక్త కలెక్టరు ఎ. యస్. బాపిరాజు ఎగురవేశారు. పెద్దాపురం మ్యూనిసిపల్ చైర్మన్, ఆంధ్ర బాల్‌బాడ్మింటన్ సంఘాధ్యక్షులైన శ్రీ మున్నగ రామారావు పోటీలకు ప్రారంభోత్సవం చేస్తూ క్రిందటి సంవత్సరం జరిగిన సెలక్షన్ పోటీలకన్న ఈ సంవత్సరం జరుగుతున్న సెలక్షన్ పోటీలలో చాలాక్లబ్‌లు పాల్గొంటున్నందుకు సంతోషము వెలిబుచ్చుతూ ఈ పోటీలనుంచి ఉత్తమ క్రీడాకారులను ఎన్నికచేసి అంతర్ జిల్లా పోటీలకు పంపగలరని ఆశిస్తూ, డిసెంబరు నెలలో తుంగభద్రా డామ్‌వద్ద జరుగబోవు జాతీయ బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్పును ఆంధ్రప్రదేశ్‌వారు సాధించుటకు ప్రయత్నించవలెనని క్రీడాకారులను ఉద్బోధించారు. ఈ పోటీలలో సుమారు యిరువది క్లబ్‌లు పాల్గొంటున్నవి.

ఎగుమతుల అభివృద్ధి

మంత్రి కె. సి. రెడ్డి వివరణ

బొంబాయి, సెప్టెంబర్ 23 — వంటవర్క పరిశ్రమకు విదేశీమారక ద్రవ్యం సమకూర్చేందుకుగాను, దేశపారిశ్రామిక వేత్తలు సమ సరకులను ఎగుమతి చేయుటపై ఎక్కువగా కేంద్రీకరించాలని, కేంద్రవాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడిక్కడ చెప్పారు.

"ఇండియన్, ఎక్స్‌పోర్టర్, ఇంపోర్టర్" పత్రిక 15 వ వార్షికోత్సవంలో మాట్లాడుతూ శ్రీ కె. సి. రెడ్డి, తలసరి ఎగుమతులు, విషయంలో ప్రపంచంలో కిల్లా మనదేశం లోనే తక్కువని. విదేశవాణిజ్యంలో కూడా నామమాత్రంగానే వున్నాయని ఆయన అన్నారు.

బందిపోటు ముఠాచే ముగ్గురు బడిపిల్లల అపహరణ

గ్వాలియర్, సెప్టెంబర్ 24— భిండ్ జిల్లాలోని, ఉమ్రిసర్కిల్‌లో ముగ్గురు బడిపిల్లలను, గత శుక్రవారంనాడు, సాయుధులైన బందిపోటు దొంగలు ఎత్తుకు పోయారని. యిక్కడకు అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

వచ్చే ఏడాది జరుగనున్న బాండుగ్ మహాసభలో లెబనాన్ పాల్గొనబోదని వీరుట్ వార్త.

అస్సాంలో వరదలు

గత పదేళ్ళలో రు. 50 కోట్ల నష్టం

నౌగాంగ్, సెప్టెంబర్ 23—గత పదేళ్ళలోను అస్సాంలో సంభవించినవరదల వల్ల మొత్తం 50 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎఫ్ ఎ. అహ్మదీ నిన్న గౌహాతిలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ తెలియజేశారు.

రాష్ట్రంలో వరదలను అదుపు చేయడానికి సమర్థమైన చర్యలు తీసుకోవడానికి చాలా కాలం పడుతుందని, ఇందుకై కనీసం మూడు నుంచి నాలుగువందల కోట్ల రూపాయల వరకు ఖర్చు కాగలవని చెప్పారు.

వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎర్ర లేబిలు

ఒక్కయందు మాత్రమే కాదు ఒక నమ్మకమైన టానిక్ కూడ!



వీటికి దివ్యముగా పనిచేస్తుంది:
దగ్గు మరియు జలుబు
ఇన్‌ఫ్లుయంజా
గొంతు అస్వస్థతలు ఉబ్బసము

చాల ఏళ్లు పరీక్షలు జరిపి కనుగొన్న ఫార్ములానుండి తయారు చేయబడిన వాటర్‌బరీస్ కాంపౌండ్ నమ్మకమైన టానిక్కు మరియు దానిని వాడమని డాక్టర్లు సిఫార్సు చేస్తారు.

చికిత్సగా ఉపయోగము: వాటర్‌బరీస్ కాంపౌండ్‌లో రసహారములగు క్రియొసోట్ మరియు గయాకోల్ కలవు. అవి వాయువిడ్తులను శుభ్రపరుస్తాయి, దగ్గు మరియు జలుబును త్వరితముగా మరియు గుణము కలిగించేలా అడ్డుకాయి.

టానిక్‌గా ఉపయోగము: రోగములు రాకుండా మరియు తరుచుగా వ్యాపించే అంటు వ్యాధులు సోకకుండా అడ్డుటలో దేహములో శక్తి నిలవలను హెచ్చుచేయుటలో వాటర్‌బరీస్ కాంపౌండ్ సహకరిస్తుంది, ఆకలి పుట్టిస్తుంది, జీర్ణమగుటలో సహకరిస్తుంది, రక్తమును శుభ్రపరుస్తుంది, మరియు ఖనిజ లవణముల నష్టమును భర్తీచేస్తుంది.

వార్నర్ - లేంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలో యు. ఎస్. ఎ. లో స్థాపితము)

WCRY-1-TEL